నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్

సోమవారం | జనవరి 01, 2024 | www.navatelangana.com

యాసంగి సాగుకు మాధన్నపేట పెద్ద చెరువు తూము విడుదల



నవతెలంగాణ-నర్సంపేట

యాసంగి వరి సాగుకై మాధన్నపేట పెద్ద చెరువు తూము నుంచి నీటిని విడుదల చేశారు. ఆదివారం పలువురు రైతు ప్రతినిధులు పెద్ద తూమును విడుదల చేశారు. 13 అడుగుల నీటి మట్టం కలిగిన చెరువు కింద యాసంగి సాగుకై పెద్ద కాలువ పరిధిలోని చెరువు మొదటి భాగం నుంచి చిమ్మనేని బుర్ర వరకు 220 ఎకరాల ఆయకట్టుకు, నెక్కొండ రోడ్డులోని సంద్ర కాల్వ నుంచి పుట్టల పంపు కల్వర్టు వరకు 630 ఎకరాలకు తైబందీ ఖరారు కాగా సాగు నీటిని అందించనున్నారు. దుబ్బ కాలువ కింద ఈ సీజన్‌లో క్రాప్ హాలిడేగా ప్రకటించారు. మొత్తంగా 850 ఎకరాల ఆయకట్టుకు సాగు నీరందించనున్నారు. నీటి సక్రమంగా ఉపయోగించుకొని యాసంగిలో పంట సాగు చేయాలని రైతు ప్రతినిధులు కోరారు.

పాపారావు అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రానికి చెందిన చింతపట్ల పాపరావు రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌తో కలిసి నివాళులర్పించి మృతుని కుటుంబాన్ని పరామర్శించి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వీరి వెంట మాజీ జడ్పీటిసి మేడిశెట్టి రాములు, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, ఎంపిటిసి మాడుగుల రాజు, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, డైరెక్టర్ యుగంధర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రంగు కుమార్, గోరుగుట్ట తండా సర్పంచ్ బానోతు వెంకన్ననాయక్, సోమారం మాజీ సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్, స్థానిక నాయకులు బోట్ల మధు, కొండా వెంకటేశ్వర్లు, దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు



మెపా నియోజకవర్గ కన్వీనర్‌గా పెండ్యాల యాదగిరి నియామకం

నవతెలంగాణ-నర్సంపేట

మెపా నియోజకవర్గ కన్వీనర్‌గా పెండ్యాల యాదగిరి ముదిరాజ్‌ను నియమాకం చేసినట్లు మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ ముదిరాజ్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని మెపా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి పెండ్యాల కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఈనియమాకాన్ని ప్రకటించారు. ఈసందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ ముదిరాజ్ జాతి ఐక్యత అభివృద్ధికై రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈవేదికను ఐక్యతతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. నూతనంగా నియమాకమైన పెండ్యాల యాదగిరి మాట్లాడుతూ జాతి ఐక్యత, అభివృద్ధి కోసం సేవా కార్యక్రమాలు చేపడుతానని ఇందుకోసం తగిన సహకారం అందించాలని కోరారు. ఈపదవీ బాధ్యతను అప్పగించినందుకు యాదగిరి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మెపా ఉపాధ్యక్షులు దొంతరబోయిన నగేష్, సలహాదారులు పిట్టల కుమార్, డివిజన్ బాధ్యులు దోని చేరాలు, నీరటి రాజు, సింగారపు రమకృష్ణ, దండు చిరంజీవి, కొక్కు నర్సింహస్వామి, చెన్నారావుపేట బాధ్యులు హంస వెంకటేశ్వర్లు, పెండ్యాల ప్రభాకర్, సదానందం, మహబూబాబాద్ మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి దండి అశోక్, రమేష్, చొప్పరి శోభన్, కాట గణేష్, నెక్కొండ, దుగ్గొండి, నల్లబెల్లి, ఖానాపురం మండలాల బాధ్యులు గుంటుక రమేష్, చిప్పరి శోభన్, రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని గోపనపల్లి శ్రీ దూడల మల్లిఖార్జున స్వామి ఆలయ అభివృద్ధికి స్థానిక నాయకులు, ప్రముఖులు అందరూ సహకరించాలని ఆలయ చైర్మన్ బెల్లం బాలరాజు కోరారు. గ్రామం లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శ్రీ దూడల మల్లికార్జున స్వామి గుడి యొక్క పునర్నిర్మాణంలో భాగంగా గత రెండు నెలల కింద గ్రామంలో నున్న ప్రజలందరికీ, ఆయా కులాల పెద్దలతో దేవాలయ అభివృద్ధి కమిటీని ఏర్పరచుకున్నట్లు చెప్పారు. ఈక్రమంలో ఈ సంక్రాంతి పర్వదినం సందర్భంగా వేడుకలు ఘనంగా జరిపేందుకు ఆర్థిక సమస్యల వల్ల గుడి యొక్క నిర్మాణం, దానికి సంబంధించినటువంటి కలర్స్, విగ్రహాలు, ధ్వజస్తంభం కాంపౌండ్ వాల్ వివిధ రకాల పనులు దానితో పాటు ఇప్పుడున్నటువంటి నవగ్రహాలను తీసేసి నవగ్రహాలు పెట్టడం వినాయకుని విగ్రహం పెట్టడం అనే ప్రణాళికలు వేసుకున్నట్లు తెలిపారు. ఆర్థికంగా కొంత ఇబ్బందికరమైనటువంటి పరిస్థితులు ఏర్పడినందున గ్రామంలో విరాళాలు అందజేసేందుకు సహకరించాలని కోరారు.

ఎస్సీ హాస్టల్ ప్రహరీ ధ్వంసం..

పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండలోనే ఎస్సీ బాలుర వసతి గృహం హాస్టల్ ప్రహరీని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. హాస్టల్ ప్రహరీ గోడను రెండు రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి హాస్టల్ పరిధిలోని స్థలంలో జెసిబి తో కందకం తవ్వి వదిలేశారు. సుమారు 50 మీటర్ల దూరం ప్రహరీ గోడను ధ్వంసం చేయడంతో హాస్టల్ వార్డెన్ ఘటనపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఇట్టి ప్రహరీ గోడకు కూల్చివేతలో చల్ల గోదాం కి ఏలాంటి సంబంధం లేదని, ఆ వైపు చెలుకలు ఉన్న రైతులు రహదారి మార్గం కోసం అట్టి గోడను కూల్చినట్లు సమాచారం. ప్రభుత్వ ఆస్తుల్లో భాగంగా ఎస్సీ హాస్టల్ ప్రహరీ గోడలు కూల్చిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈదునూరి వెంకన్న డిమాండ్ చేశారు. మండల నాయకులు మైదం రాజు, వెంకటేశ్వర్లు, మంకాల యాదగిరి, రమేష్, రాజు, వెంకన్న తదితరులు గోడ కూల్చిన బాధ్యులపై చర్యలకు డిమాండ్ చేశారు.

అన్నారం షరీఫ్ కు చేరిన అయోధ్య శ్రీరామ పూజిత అక్షింతలు

నవతెలంగాణ-పర్వతగిరి



అయోధ్యలో నిర్మాణం జరుగుతున్న శ్రీరాముని దివ్య భవ్య మందిర ప్రారంభోత్సవం జనవరి 22, 2024న జరుగుతున్న నేపథ్యంలో ఈ వేడుకలను పురస్కరించుకుని దేశంలో ప్రతి హిం దు కుటుంబానికి అయోధ్యలో బలరాముని పూజలో ఉపయోగించిన అక్షింతలు, రామాలయ చిత్ర పటం చేర్చాలని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు నిర్ణయించడం జరిగింది. ఇందులో భాగంగా అయోధ్య నుండి వరంగల్ జిల్లా పర్వతగిరి అన్నారం షరీఫ్ గ్రామానికి శ్రీరామ సేవకుల ద్వారా ఆదివారం ఉదయం రావడం జరిగింది. ఈ నేపథ్యం లో గ్రామంలో మహిళలు మంగళ హారతులతో, కోలాటాల తో బాజా భజంత్రిలతో ఊరేగింపు చేసి అక్షింతలకు ఘనస్వాగతం పలకారు. ఈకార్యక్రమంలో రామజన్మ భూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అన్నారం షరీఫ్ సంయోజక్ చేబెల్లి మహేందర్, సహ సంయోజక్ గొల్లపెల్లి సంతోష్ కుమార్, బుర్ర సంతోష్, అనబత్తుల అశోక్, బత్తిని జలందర్, పూజారి దామోదర చారి, గుండా సాయిలు, ముంజంపెల్లి అనిల్, నాగేల్లి దర్గయ్య, గొల్లపెల్లి అనిల్, గొల్లపెల్లి రాకేష్, గ్రామ పెద్దలు, మహిళలు, యువజన సంఘాలు పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియంలో మిఠాయిలు పంపిణీ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహా నగర పాలక సంస్థ ఆవరణంలో ఉన్న ఇండోర్ స్టేడియం లో బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఆధ్వర్యంలో ఆదివారం కేక్ కట్ చేసి మిఠాయిల పంపిణీ చేసుకున్నారు. ఈ సంద ర్భంగా ఇండోర్ స్టేడియం బ్యాడ్మింటన్ కోచ్ ఎం శ్రీధర్ మాట్లాడుతూ 2023 సంవత్సరానికి గుడ్ బై చెప్పి 2024 సంవత్సరానికి స్వాగతం పలుకుతు న్నామని అన్నారు. 2024లో ప్రజలకు క్రీడాకారు లకు మంచి శుభాలు కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ క్రీడాకారుడు అనిల్, సుకతి,పూజిత,సాయి,మనస్విని, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర స్వాగత ఏర్పాట్లలో యువత..



పార్టీలతో హైరానా..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి :

ఉమ్మడి వరంగల్ జిల్లాలో నూతన సంవత్సరం 2024కు స్వాగతం పలకడానికి యువతీయువకులు సన్నద్ధమవుతున్నారు. వివిధ సంస్థలు సైతం నూతన సంవత్సరం సందర్భంగా వేడుకలకు సన్నాహాలు చేసుకున్నారు. కేకులు, డిజె సౌండ్ సిస్టమ్‌తో పాటలు, నృత్యాలతో యువత కేరింతలు కొట్టడానికి సన్నద్ధమవుతున్నారు. నూతన సంవత్సర వేడుకలలో భాగంగా ఎలాంటి అపశృతులు తలెత్తకుండా పోలీసు యంత్రాంగం సైతం భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను విస్తృతం చేసింది. పోలీసు శాఖ నియమ, నిబంధనలకనుగుణంగానే వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. అర్ధరాత్రి వరకు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవడానికి యువతీ, యువకులు ఏర్పాట్లు చేసుకుంటున్న తరుణంలో వాహనాలను అతివేగంగా నడపడం, మద్యం సేవించి నడపడం సరైంది కాదు. అలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో నూతన సంవత్సరం వేడుకలపై పోలీసు అధికార యంత్రాంగం దృష్టి సారించింది. పార్టీలలో ఏర్పాటు చేసే సౌండ్ సిస్టమ్‌తో ఇరుగుపొరుగు వారికి ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు అధికారులు ఇప్పటికే తెలిపారు. రహదారులపై వాహనదారులు అతివేగంతో వెళ్లి ప్రమాదాలు తెచ్చుకోవద్దని హితవు చెబుతున్నారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలికే క్రమంలో మద్యం సేవించి ఇతరులకు ఇబ్బందులు సృష్టించవద్దని, వాహనదారులు ఎవరూ మద్యం సేవించి నడుపవద్దని పోలీసు అధికారులు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారు.

డిజే సౌండ్‌పై ఆంక్షలు

నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి డిజే సౌండ్ వినియోగించవద్దని పోలీసు శాఖ ఇంతక్రితమే ప్రకటించిన విషయం విదితమే. సౌండ్ తీవ్రంగా పెట్టి ఇరుగు పొరుగువారిని ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని సూచించారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం

కొత్త సంవత్సర వేడుకల సందర్భంగా ఆదివారం రాత్రి వరంగల్, హన్మకొండ, కాజీపేట నగర వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా తనిఖీలను తీవ్రతరం చేయనున్నారు. ఇప్పటికే వరంగల్ పోలీసు కమిషనరేట్ వ్యాప్తంగా పోలీసు సిబ్బంది బృందాలుగా ప్రధాన రహదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలకు సమాయత్తమయ్యాయి. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తప్పవని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా హెచ్చరించిన విషయం విదితమే.

కేకులకు యమగిరాకీ

నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా నగరంలో కేకులకు యమగిరాకి వుంది. కేజీ కేకు రూ.350 నుండి 450 వరకు ధరలున్నాయి. కూల్ కేకులకు సంబంధించి కిలో రూ.500 నుండి రూ.1,500 వరకు ధరలుండడం గమనార్హం. నూతన సంవత్సరం సందర్భంగా బేకరీలలో కేకుల గిరాకి పెద్ద ఎత్తున జరుగుతుంది. చాలా మంది కేకులకు ఆర్డర్ ఇచ్చి మరీ తయారు చేయించుకుంటున్నారు.

ఆధ్యాత్మిక కార్యక్రమాలు

ఇదిలావుంటే ఒకవైపు పార్టీలకు ఏర్పాట్లు జరుగుతుండగా, మరోవైపు నూతన సంవత్సరం సందర్భంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. నగరంలో కాజీపేట ఫాతిమానగర్‌లోని ఫాతిమా కేథిడ్రల్ చర్చిలో అర్ధరాత్రి 11.00 గంటలకు నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని బిషప్ డాక్టర్ ఉడుమల బాల నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో విచారణ గురువు ఫాదర్ కాసు మర్రెడ్డి, సహాయక విచారణ గురువు ఫాదర్ కరుణాకర్, ఫాదర్లు, బ్రదర్స్, సిస్టర్స్, కతోలిక విశ్వాసులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. నగరంలో ప్రొటెస్టెంట్ చర్చిలలోనూ అర్ధరాత్రి ప్రత్యేక ఆరాధన కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ మేరకు చర్చిలలో ఏర్పాట్లు పూర్తి చేశారు. క్రైస్తవులు ఆధ్యాత్మికంగా, భక్తియుతంగా ప్రార్థనలతో నూతన సంవత్సరాన్ని ఆహ్వానించనున్నారు.

'అభయ హస్తం' దరఖాస్తులపై అనేక సందేహాలు..!



నవతెలంగాణ-ఖానాపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం కార్యక్రమంలో భాగంగా గ్యారంటీ పథకాల అమలుకై చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలకు అందిస్తున్న దరఖాస్తులపై ప్రజలకు ఎన్నో సందేహాలు, అవగాహన లోపంతో, మరికొందరు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు గ్రామాలలో ప్రజల నుండి సమాచారం. ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలులోకి వస్తే అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా ఆరు గారంటీ పథకాలను అమలు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇందులో భాగంగానే అభయహస్తంలోని గ్యారంటీల పథకాలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన దరఖాస్తులపై మండల ప్రజలు పలు సందేహాలు వ్యక్తం చేస్తూ దరఖాస్తు పూర్తి చేయడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజల నుండి వినికిడి.

ఒకే కుటుంబానికి ఒకే దరఖాస్తు..

అధికారులు అభయ హస్తానికి సంబంధించిన గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఒకే కుటుంబానికి ఒకే దరఖాస్తు అందిస్తామని మొదట సూచించి బయట నుండి తెచ్చుకునే, జిరాక్స్ దరఖాస్తులు పరిగణలోకి తీసుకోమని తెలిపారు. ఓకే కుటుంబంలో ఉండే మిగతా వారి పరిస్థితి ఏంటి? అనే సందిగ్ధంలో ప్రజలు ఉన్నారు. ఉమ్మడి కుటుంబంలో నివసించే రెండు మూడు కుటుంబాలకు ఒకే దరఖాస్తు ఇస్తే అన్ని పథకాలకు అందరికీ ఎలా వర్తింప చేసుకోవాలి అనే సందిగ్ధంలో ప్రజలు ఉన్నారు.

రేషన్ కార్డు లేని వారి పరిస్థితి ఏంటి..?

ప్రభుత్వం రేషన్ కార్డు లేని వారికి నూతనంగా దరఖాస్తు చేసుకునే అవకాశం అభయ హస్తం దరఖాస్తులో కల్పించలేదు. కాని అభయహస్తంలోని గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవడానికి రేషన్ కార్డు లేని వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. నూతన రేషన్ కార్డు దరఖాస్తు చేసుకోవడానికి ఇచ్చిన దరఖాస్తులలో ఆప్షన్ లేకపోవడంతో అనేకమంది నూతన రేషన్ కార్డు హోల్డర్స్ ఇబ్బందులు ఎదుర్కొనడమే కాకుండా దరఖాస్తులు ఏవిధంగా పూర్తి చేయాలనే అయోమయంలో ఉండిపోయారు. దీని విషయమై అధికారులు, ప్రజాప్రతినిధులు పలు సూచనలు చేసినా కాని గ్రామాల ప్రజలకు అవగాహన లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పోడు భూములపై స్పష్టత లేదు..

మండలంలో పోడు భూములు, అసైన్డ్ భూములు ఎక్కువగా ఉన్నాయి. రైతులు అభయ హస్తం పథకంలో భాగంగా గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవడంలో పోడు భూముల రైతులు దరఖాస్తు చేసుకునే విషయంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోడు భూముల రైతులు లేదా హక్కు పత్రాలు కలిగిన వారు కౌలుదారినిగా దరఖాస్తు పూర్తి చేయాలా? లేదా భూ యజమానిగా దరఖాస్తు పూర్తి చేయాలా? అనే సందిగ్ధంలో ఉన్నారు. పట్టాలు లేని హక్కు పత్రదారులు దరఖాస్తులలో పట్టా నెంబర్ ఏది అందించాలో తెలియక అయోమయంలో ఉండిపోయారు. అధికారుల స్పందించి పోడు భూముల రైతులకు అవగాహన కల్పించాలి.

దరఖాస్తులో బ్యాంకు ఖాతా సంబంధించి వివరాలు అడగలేదు..

ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్తంలోని గారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకాన్ని దరఖాస్తులలో సూచించారు. కాని దరఖాస్తులో ఎటువంటి దరఖాస్తుదారుల బ్యాంకు ఖాతా వివరాలు అడగలేదు.. మహాలక్ష్మి పథకంలో ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఇస్తామని ఇచ్చినా హామీ ఎలా ఖాతాల్లో ఇస్తారని పలు ప్రజలలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇట్టి విషయమై ప్రజలు పలు అధికారులను కూడా అడిగిన దాఖలాలు లేకపోలేదు. అధికారులు ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి. ఏదేమైనప్పటికీ దరఖాస్తు పూర్తి చేయడంలో ప్రజలకు పూర్తి అవగాహన లేక, నిరక్షరాస్యత లోపంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం పొందే లబ్ధిదారులు కూడా తిరిగి దరఖాస్తు మళ్లీ చేసుకోవాలని సందిగ్ధంలో ఉన్నారు. కాబట్టి సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధుల స్పందించి ప్రజా పాలన కార్యక్రమం పై పూర్తి అవగాహన ప్రజలకు కల్పించి, దరఖాస్తుదారులకు సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.

చిల్లర ముట్ట చెపితేనే.. లోపలికి అనుమతి..

ఎంజీఎంలో సెక్యూరిటీకి పైసల జబ్బు

. రూ.20, 30 ముడితేనే రోగి బంధువులు ఆస్పత్రి లోనికి..

నవతెలంగాణ-మట్టెవాడ



వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో వివిధ వార్డులలో పనిచేస్తున్న సెక్యూరిటీ సిబ్బందికి పైసల జబ్బు పట్టుకుంది. రోగిని చూడటానికి బంధువులు వస్తే, రోగి బంధువులు రూ.20, రూ.30 చేతి నుండి వదిలించుకోవాల్సిందే. బంధువులనే కాకుండా అటెండర్ ల వద్ద కూడా ఇలా సెక్యూరిటీ సిబ్బంది చిల్లర డిమాండ్ చేస్తూ అందిన కాడికి దండుకోవడం ఆస్పత్రిలో శరమాములుగా తయారయింది. ఎవరైనా రోగి బంధువులు కానీ రోగి దగ్గర ఉన్న అటెండర్ కానీ సెక్యూరిటీ సిబ్బందిని గట్టిగా నిలదీస్తే చాయకే కదా మీ ఆస్తులు ఏమైనా రాసివ్వ అంటున్నామా అని, ప్రైవేట్ ఆస్పత్రులకు పోయి వేలు వేలు అక్కడ పోగొట్టుకున్న అడగరు కానీ రూ.10 రూ.20 అడిగితేనే కొంపలు మునిగి పోతున్నాయా అంటూ ఎదురు సమాధానాలు ఇస్తూ, అడిగిన వారిపై విసుక్కుంటూ రోగి బంధువులనే అదరుగొట్టుతుండడం వరంగల్ ఎంజీఎంలో సెక్యూరిటీ సిబ్బందికి చెల్లుతుంది. ఆరోగ్యం సరిగా లేక చావు బతుకుల్లో కొట్టుమిట్టాడుతూ ప్రైవేటు ఆసుపత్రులకు పోలేక పేదల ఆసుపత్రిగా పేరుపొందిన వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో పేద ప్రజలు చికిత్స కోసం రోజు వందల్లో చేరికలు పొందుతారు. అలాంటి రోగులను చూడటానికి బంధువులు వస్తూ ఉంటే వారి దగ్గర చాయి కానీ చేయి చాచి సెక్యూరిటీ సిబ్బంది వేధించడం ఆసుపత్రికి వచ్చే రోగి బంధువులకు ఆవేదనను మిగిలిస్తుంది. డబ్బులు ఇస్తే విజిటింగ్ అవర్స్ అనే తేడా లేకుండా సెక్యూరిటీ సిబ్బంది రోగి బంధువులను అనుమతించడం, చిల్లర ఇవ్వని వారికి ఇది విసిటింగ్ అవర్స్ కాదని నియమ నిబంధనలు వర్తిస్తాయని చెప్పి బయటనే నిలబెట్టి రోగిని చూడడానికి వచ్చిన వారితో ఆడుకోవడం వరంగల్ ఎంజీఎం లో పరిపాటిగా మారింది. ముఖ్యంగా అత్యవసర విభాగం, సెకండ్ గేటు నుండి కార్డియాలజీ విభాగానికి వెళ్లే గేటు వద్ద, ఏఎంసి, చిన్నపిల్లల విభాగం, బర్నింగ్ వార్డుతో పాటు ఆసుపత్రిలోని పలు సాధారణ వార్డుల వద్దనున్న సెక్యూరిటీ చిల్లర ముట్టితే గాని లోపలికి అనుమతించకపోవడంపై పేద రోగులు మండిపడుతున్నారు. ఇలా చాయి కానీ చిల్లర డిమాండ్ చేసే జబ్బును వదిలించాలని ఆసుపత్రి సూపరిండెంట్‌ను పేదరోగుల బంధువులు విన్నవించుకుంటున్నారు.

వృద్ధులకు స్వెటర్లు పంపిణీ..

నవతెలంగాణ-మట్టెవాడ



వరంగల్ రామన్నపేట లోని రాజేంద్రప్రసాద్ భారతి చారి టబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన ఆంగ్ల సంవత్సరానికి పురస్కరించుకొని ఆది వారం చిత్తు కాగితాలు ఏరుకుంటూ జీవ నం సాగిస్తున్న అనాధలు, అభాగ్యులు, స్త్రీ పురుషులు 15 మంది వృద్ధులకు చలికాలం నుంచి రక్షణ కల్పించాలనే సంకల్పంతో చలి కోట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వృద్ధత్వం అనేది ప్రతి ఒక్కరికి రావడంసహజమే కానీ, వారికి ఆప్యా యత ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వృద్ధులు అని అహంభావంగా చూడకుండా కుమారులు, కూతుళ్లు, కోడలు మనుమనులు, మనవరాళ్ళు వద్ధా ప్యంలో ఆదుకోవాలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అన్నారు. అనాధలకు, అభాగ్యులకు డే కేర్ సెంటర్లు పెట్టి వారిని ఉచిత రీతిన సమాజంలో సగౌరవంగా జీవనం సాగించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తే బాగుంటుందని, ప్రభుత్వం ఆలోచన చేయాలని ఆయన ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ఈకార్యక్రమంలో తొనుపునూరి. అశోక్, సూర్యం ప్రభ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల హామీలను భేషరతుగా అమలు చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం భేషరతుగా అమలు చేయాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆపార్టీ కార్యాలయంలో అలిసాబ్ అధ్యక్షతన నిర్వహించిన డివిజన్ కమిటీ సమావేశంలో రమేష్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల్లో హామీలను తూతా తప్పకుండా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా పాలన పేరిట జాప్యం చేయకుండా కుంటి సాకులతో సంక్షేమ పథకాలను అమలు చేయకుండా అర్హులైందరికి వర్తింపజేయాలన్నారు. రైతు బంధును వెంటనే ఖాతాలలో జమ చేయాలన్నారు. కిందటి ప్రభుత్వం అనుసరించిన అప్రజాస్వామిక విధానాలను కొనసాగిస్తే ప్రజా ఉద్యమాలతో సమాధానం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈసమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు దామ సాంబయ్య, జన్ను రమేష్, గటికె జమున, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-వర్ధన్నపేట

కేంద్ర ప్రభుత్వం గ్రామీణ రైతు, మహిళా, ప్రజా సంక్షేమం కోసం సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని, కేంద్ర పథకాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వికాస్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టడం జరిగిందని నోడల్ అధికారి ఏపీజీవీబీ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ డిఆర్డిఏ సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్యలు అన్నారు. ఆదివారం మండలంలోని నల్లబెల్లి, చంద్రుతండా గ్రామాల్లో ఆయా గ్రామాల గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశ ప్రజల సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోడీ జీవనజ్యోతి జీవన సురక్ష, జీవన్ సుకన్య పథకాలతో పాటు ఉజ్వల అటల్ పెన్షన్ యోజన పిఎం ఈజిపి, పీఎం ఎఫ్ఎంఈ, ఉజ్వల మొదలగు రాయితీ రుణాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని గ్రామీణ ప్రజలు అవగాహన పెంపొందించుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, ముత్యం సంపత్, దోమకొండ శ్రీనివాస్ మల్యాల భద్రయ్య, ఎండి జాఫర్ సురేష్ పంచాయతీ కార్యదర్శి అజిత్, పోస్ట్మాస్టర్, ఏఎన్ఎం, అంగన్వాడి ఆశ కార్యకర్తలు బిర్రు, అన్నపూర్ణ, శారద బిర్రు పూలమ్మ రజిత, ప్రేమలత వివోఏలు కొండేటి సుమన్ గ్రామ ప్రముఖులు ఢిల్లీ సంపత్, బస్వాచారి బొల్లెపల్లి కుమారస్వామి గ్రామస్తులు గ్రామ పంచాయతీ తదితరులు పాల్గొన్నారు.

గిన్నిస్ బుక్ రికార్డు సాధించిన సహస్రకు సన్మానం

నవతెలంగాణ-గీసుకొండ



వరంగల్ మహా నగర పరిధిలోని 16 వ డివిజన్ కీర్తి నగర్ కు చెందిన దండే బోయిన సుమన్-శృతి దంప తుల చిన్న కుమార్తె సహస్ర భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వ ర్యంలో గచ్చిబౌలి లో నిర్వహి ంచిన ప్రాచీన కూచిపూడి నత్యం విభాగంలో గిన్నిస్ రికార్డ్ సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా గీసుగొండ మండల ఎంపీపీ శ్రావ్య భరత్, ఎంటిటిసి భిక్షపతి, వీరారావు, రాంపురం సర్పంచ్ గోపి, అశోక్ తదితరులకు సహస్రకు శాలువాకప్పి సన్మానం చేశారు.

మెట్టుగుట్టను దర్శించిన కేంద్ర సహాయక మంత్రి బీఎల్ వర్మ

నవతెలంగాణ-కాజీపేట



కాజీపేట మండలం మడికొండ నందు గల అతి ప్రాచీనమైన దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వరస్వామి, శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానాన్ని ఆదివారం ఈశాన్య ప్రాంతాల అభివృద్ధి సహాయక మంత్రి బీఎల్ వర్మ దర్శించారు. ఈసం దర్భంగా అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మెట్టు రామలింగేశ్వర స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చరిత్ర, విశిష్టతను ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. తదుపరి రైల్వే పీరియాడికల్ వర్క్‌షాప్‌కి కేటాయించిన స్థలాన్ని గుట్టపై నుండి పరిశీలించారు. ఈకార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, ఉమారాణి, బిజెపి జిల్లా అధ్యక్షులు రావుపద్మ, గుండె విజయరామారావు, ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి, అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ పరాశరం విష్ణు వర్ధనాచార్యులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ పెద్దపల్లి శ్రీనివాసరావుకు సన్మానం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



డిసెంబర్ 27వతేదీన హనుమకొండలోని జేఎన్ఎస్ లో ఆరవ రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ నిర్వహించగా కాకతీయ యూనివర్సిటీ స్పోర్ట్స్ సెక్రటరీ పెద్దపల్లి శ్రీనివాసరావు వెన్నంటే ఉంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేసినం దుకుగాను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పారా అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి ప్రశాంత్ మాట్లాడారు. పారా అథ్లెటిక్ క్రీడలు విజ యవంతంగా ముగిశాయంటే దానికి ప్రధాన కారణం ప్రొఫెసర్ పెద్దపల్లి శ్రీనివాస రావు అని తెలియజేశారు. 6వ పారా అథ్లెటిక్స్ క్రీడల్లో ప్రతిభ చాటిన వారికి భవిష్యత్తులో మంచి అవకాశాలు ఉంటాయని ప్రశాంత్ తెలియజేశారు. మొత్తం 350 మందికి పైగా క్రీడాకారులు పాల్గొనగా 30 మంది ఉత్తమ ప్రథమ చాటగా వారిని సన్మానించడం జరిగిందన్నారు. 22వ జాతీయ స్థాయి గోవాలోని పాణాజీలో జరిగే క్రీడల్లో పాల్గొనడానికి వీరు సిద్ధం కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో శంకర్‌నాయక్, బొట్ల సురేష్, వీరన్న నాయక్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



అజరా హాస్పిటల్‌లో..
హెల్త్ చెకప్ క్యాంపెయిన్ ప్రారంభం

బాడీ చెకప్ ప్యాకేజీ 54 శాతం తగ్గింపు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కమ్యూనిటీ హెల్త్ వెల్‌నెస్‌కు ప్రాధాన్యతనిచ్చే ప్రయత్నం అజార హాస్పిటల్ లో జనవరి 1 నుండి 31 వరకు షెడ్యూల్ చేయబడిన దాని రూపాంతరమైన "ప్రివెంటివ్ హెల్త్ చెకప్ క్యాంపెయిన్"ని ప్రారంభించడం గర్వంగా ఉంది. ఈ ప్రచారం అపూర్వమైన తగ్గింపుతో సమగ్ర ఆరోగ్య తనిఖీ ప్యాకేజీలను అందించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలి పట్ల క్రియాశీలక చర్యలు తీసుకునేలా వ్యక్తులను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.ప్రచారంలోని ముఖ్యాంశాలు 54 శాతం వరకు తగ్గింపు, అజరా హాస్పిటల్ తన కంప్లీట్ బాడీ చెకప్ ప్యాకేజీపై 54 శాతం వరకు ప్రత్యేక తగ్గింపును అందిస్తోంది. విలువ రూ.17,420, వ్యక్తులు ఇప్పుడు ఈ సమగ్ర ఆరోగ్య అంచనాను అత్యంత సరసమైన రూ.7,999కి పొందవచ్చు. స్పెషలైజ్డ్ హెల్త్ ప్యాకేజీలు: హార్ట్ హెల్త్, లివర్ వెల్నెస్, కిడ్నీ కేర్ మహిళల ఆరోగ్యంతో సహా నిర్దిష్ట అవసరాలను తీర్చే ప్రత్యేక ఆరోగ్య ప్యాకేజీలను క్యాంపెయిన్ ఫీచర్ చేస్తుంది. ఈ ప్యాకేజీలు ఆరోగ్యం శ్రేయస్సు యొక్క ముఖ్య అంశాలకు సంబంధించిన లోతైన అంతర్దృష్టులను అందిస్తాయి. ఆన్‌లైన్ బుకింగ్ బోనస్: ఆన్‌లైన్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి, అజరా హాస్పిటల్ వారి ఆరోగ్య ప్యాకేజీలను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే వారికి అదనంగా రూ500 తగ్గింపును అందిస్తోంది. ఈ ప్రత్యేకమైన బోనస్ అనేది ఆన్‌లైన్ బుకింగ్ సౌలభ్యాన్ని ఎంచుకునే వ్యక్తులకు ప్రశంసల టోకెన్. కాల్ టు యాక్షన్: వ్యక్తులు తమ అపాయింట్‌మెంట్‌లను ఇప్పుడే బుక్ చేసుకోవడం ద్వారా వారి ఆరోగ్యాన్ని చూసుకోవడానికి ఆహ్వానించబడ్డారు. 9391009701 లేదా 9391009702కి కాల్ చేయండి లేదా ఈ సందేశానికి ' హెల్త్' అని ప్రత్యుత్తరం ఇవ్వండి. ఆన్‌లైన్ బుకింగ్ మా వెబ్‌సైట్ ఇన్సర్ట్ వెబ్‌సైట్ లింక్‌లో కూడా అందుబాటులో ఉంది. పరిమిత సమయ లభ్యత పరిమిత స్లాట్‌లు అందుబాటులో ఉన్నందున, అజరా హాస్పిటల్ ఈ అసాధారణమైన ప్రచారం నుండి ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందే అవకాశాన్ని కలిగి ఉండేలా ముందస్తు బుకింగ్‌లను ప్రోత్సహిస్తుంది. వెబ్‌సైట్‌ను . www.ajarahospitals.com కూడా అందుబాటులో ఉంచింది.

అపూర్వం.. స్వర్ణోత్సవ ఆత్మీయ సమ్మేళనం..

50 ఏళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు




నవతెలంగాణ-శాయంపేట

1973 లో పదవ తరగతి చదువుకొని 50 ఏళ్ల తర్వాత సర్వోత్సవ ఆత్మీయ సమ్మేళనంలో ఒకే వేదికగా కలుసుకున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1973- 74 లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం స్వర్ణోత్సవ ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. వృద్ధాప్యంలో కలుసుకున్నప్పటికీ చిన్ననాటి మధురస్మృతులను నెమరవేసుకున్నారు. విద్యార్థి దశలోకి వెళ్లిపోయారు. ముందుగా అమరులైన గురువులకు, తోటి విద్యార్థులకు రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. తమకు విద్యాబుద్ధులు బోధించిన ఉపాధ్యాయులు ఎండి. సర్వర్, గౌరోజు చంద్రమౌళి, వేముల ప్రతాపరెడ్డి, ఎస్.సాయన్నలను శాలువా, మెమెంటోలతో సత్కరించారు. విద్యార్థుల పరిచయ కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బోల్లోజు కష్ణమూర్తి, డాక్టర్ రేపల్లె శేషాంజన్, కొడకండ్ల వెంకటేశ్వర్లు, జిన్నా రాజేందర్, లోకల సమ్మయ్య, వెంకటయ్య, భిక్షపతి, వెంకటేశ్వర్లు, సాంబయ్య, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి
సర్పంచ్ విరాళం అందజేత

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం లోని గోపనపల్లి లో నున్న శ్రీ దూడల మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మానంలో భాగంగా ఆదివారం గ్రామ సర్పంచ్ పంజా మహేష్ ఆయన తండ్రి కీర్తిశేషులు పంజా ఎల్లయ్య జ్ఞాపకార్థంగా 50116 రూపాయలు విరాళం ఆలయ చైర్మన్ బెల్లం బాలరాజ్ కు అందజేశారు.ఈ కార్యకమం లో ఉప సర్పంచ్ సూర అశోక్,ఎంపిటిసి సూర రమేష్,వార్డు సభ్యులు రవీందర్,మాజీ సర్పంచ్ బెల్లం వీరస్వామి, స్థానిక నాయకులు బెల్లం కుమారస్వామి,రఘు మోహన్,అల్లాడి చిన్న నర్సయ్య,సూర రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏనుగల్లులో బోరు ఏర్పాటు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని ఏనుగల్ గ్రామంలో ముస్లిం ఖబర్ స్థాన్ వద్ద ఆదివారం ఎంపిటిసి నిధులతో స్థానిక సర్పంచ్ ధంశెట్టి సంధ్యారాణి- నరసింగం బోరు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కోల మల్లయ్య, మైనారిటీ కుల పెద్దలు యూసుఫ్, అజీత్ పాషా, రఫీ, అక్బర్, మోహిన్, మసీద్ గురువు మహమ్మద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ రాత్రి 12:30 గంటల వరకే నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-మట్టేవాడ

2023 ముగింపు, వచ్చే న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ని రాత్రి 12:30 గంటల లోపే ప్రశాంతంగా జరుపుకోవాలని వరంగల్ ఏసిపి బోనాల కిషన్ ప్రజలకు ఒక ప్రకటన ద్వారా ఆదివారం తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ పోలీస్ డివిజన్ పరిధిలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ లో ఎలాంటి డీజేలు, మ్యూజిక్ సిస్టమ్స్ గాని, టపాసులు గాని కాల్చడానికి అనుమతులు లేవనీ న్యూ ఇయర్ వేడుకలు ఇతరులకు ఇబ్బధులు కలగకుండా నీర్వహించుకోవలన్నారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమించి వేడుకలను జరుపుకుంటే ఈ 100 నంబరుకు సమాచారం అంధించాలన్నారు.

ఐనవోలు జాతరలో భక్తులకు అన్నిరకాల వసతులు కల్పించాలి

సమీక్ష సమావేశంలో మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-ఐనవోలు



ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు, జాతరలో భక్తులకు అన్నిరకాల వసతులు కల్పించాలని దేవాదాయ, ధర్మదాయ, పర్యావరణ, అటవీ శాఖామంత్రి కొండా సురేఖ అన్నారు. హనుమకొండ జిల్లా లోని ఐనవోలు మండల శ్రీమల్లికార్జున స్వామి భ్రమరాంబశివ సహిత దేవాలయంలో వారి 2024 సంవత్సర జాతర సమీక్ష సమావేశానికి విచ్చేసిన మంత్రి కొండా సురేఖ-మురళిధర్‌లకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బొకే ఇచ్చి శాలువాతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆలయ ప్రవేశం చేయగా ఆలయ ప్రధాన అర్చకులు, ఈఓ మంత్రిని పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయ పరిసర ప్రాంతాలను సందర్శించి మొదట గోపూజ చేసి నందీశ్వరుని దర్శించి ప్రధాన ఆలయంలో శ్రీమల్లికార్జున స్వామి కి ప్రత్యేక్య పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మంత్రికి ఎమ్మెల్యే కి, కలెక్టర్, అధికారులకు స్వామి వారి ఆశీస్సులు వారి అందించటం జరిగింది. తదనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన శ్రీమల్లికార్జున స్వామి జాతర సమీక్ష సమావేశంలో పాల్గొని సంబంధిత శాఖలు పోలీస్, ప్రజారోగ్య, ఆర్టీసీ, ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్, పంచాయతీ, ఎంపిడివో, జి డబ్ల్యుఎంసీ, ఆర్అండ్ బి, కూడా, ప్రోహిబిషన్ ఎక్సైజ్, అగ్నిమాపక, పర్యాటక అన్ని రకాల శాఖల అధికారులతో జాతర ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకుని వారికి సూచనలు సలహాలు చేశారు. బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఆసౌకర్యం కలుగకుండా అన్ని రకాల వసతులు కల్పించాలని అన్నిశాఖల అధికారులతో తెలిపారు. ఈసమీక్ష సమావేశంలో మంత్రివర్యులు, ఎమ్మెల్యే, అన్నిరకాల శాఖల ఉన్నతాధికారులు, ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణదాత రెడ్ క్రాస్‌కు అండగా ఉంటా: ఎమ్మెల్యే నాయిని



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ ప్రాంగణంలో తల సేమియా బాధితుల కోసం తలసీమియా సెంటర్ పైన మొదటి అంతస్తు నిర్మాణం కొరకు ఆదివారం హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి.విజయ్ చంద్ర రెడ్డి అధ్యక్షతన పూజా కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు సిక్తా పట్నాయక్ భూమి పూజ చేసి శిలాఫలకం ఆవిష్కరించి తలసీమియా పిల్లలకు పండ్లు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి రక్తాన్ని అందించి ప్రాణాలు కాపాడే ప్రాణదాత రెడ్‌క్రాస్‌కు ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మొదటిసారిగా నిర్వహించే అధికారిక ప్రారంభోత్సవ కార్యక్రమం రెడ్‌క్రాస్ తలసేమియా భవనం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రక్తదానమే కాకుండా ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రెడ్‌క్రాస్ అభ్యున్నతికి ప్రభుత్వపరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలోనే ఉత్తమ రెడ్‌క్రాస్‌గా హనుమకొండ శాఖను నిలిపిన పాలకవర్గాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా మొదటిసారిగా రెడ్ క్రాస్‌కి వచ్చిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని పాలకవర్గ ప్రతినిధులు, సిబ్బంది శాలువా పుష్పగుచ్ఛంతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి నివాస స్థలాల గురించి వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ మేయర్ రెడ్ క్రాస్ ప్యాట్రన్ ఎర్రబెల్లి స్వర్ణ, హనుమకొండ రెడ్‌క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ శ్రీనివాస్‌రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, డాక్టర్ ఎం. శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్‌రావు, డాక్టర్ కె.సుధాకర్‌రెడ్డి, చెన్నమనేని జయశ్రీ, బిళ్ళ రమణారెడ్డి, బాశెట్టి హరిప్రసాద్, భూపాలపెల్లి రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు బొద్దిరెడ్డి సతీష్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి, జీవితకాల సభ్యులు, రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

82వ ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ విజయవంతం

టీం వర్క్‌తో ఏదైనా సాధ్యం
కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్

నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా



టీం వర్క్ తో ఏదైనా సాధ్యం అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు, కాకతీయ విశ్వవిద్యాలయ అతిధి గృహం లో డిసెంబర్ 28, 30 తేదిల్లో మధ్య నిర్వహించిన 82 వ ఇండియన్ హిస్టరీకాంగ్రెస్ ను విజయవంతం గా పూర్తి అయిన సందర్భంగా హిస్టరీ కాంగ్రెస్ నిర్వహణ కమిటీ ల బాధ్యుల తో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాస రావు అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన "కృతజ్ఞత పూరక" సమావేశంలో వీసీ తాటికొండ రమేష్ మాట్లాడారు, కాకతీయ విశ్వవిద్యాలయం నేడు అందరి దృష్టి నీ ఆకట్టుకుం టుందని, 3 దశాబ్దాల విరామం తరువాత హిస్టరీ కాంగ్రెస్ ను విశ్వవిద్యాలయం నిర్వహించటం గర్వించ దగ్గ విషయమన్నారు, అన్ని కమిటీలు చాలా సమన్వ యంతో, సమయ నిర్వహణతో, సమిష్టిగా నిర్వహించినందుకు కమిటీలను, సభ్యులను అబినందించారు, హిస్టరీ కాంగ్రెస్ ప్రారంభ సమావేశం నుంచి, ముగి ంపు సమావేశం వరుకు జరిగిన పని తీరును సమీక్షించారు, లోటు పాట్లను పరిశీలించారు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, వ్యూహాత్మకంగా అడుగులు వేయటం జరిగిందన్నారు, ఇదే స్పూర్తి తో ముందుముందు మరిన్ని సదస్సులు, సెమినార్ ల నిర్వహణ కు టీం వర్క్ తో పని చేయాలన్నారు, పత్రికల్లో , ఎలక్ట్రానిక్ మీడియా లో కవరేజ్, పబ్లిసిటీ ద్వారావిశ్వవిద్యాలయ కీర్తి ప్రపంచ వ్యాప్తంగా వచ్చిందన్నారు. స్నాతకోత్సవంలో, న్యాక్‌లో, బయో టెక్నాలజీ అంతర్జాతీయ సదస్సు, అంతకు ముందు జరిపిన సోషియాలజీ విభాగ అంతర్జాతీయ సదస్సు, ఇతర కార్యక్రమాల విజయవంతం లో అందరు భాగ స్వామ్యులు అయ్యారన్నారు, ప్రతి కమిటీ నీ పేరు పేరు న అబినందనలు తెలిపారు, హిస్టరీ కాంగ్రెస్ లోకల్ సెక్రటరీ నీ ఆచార్య టి మనోహర్ ను ప్రత్యేకంగా అబినందించారు. ఇదే స్పూర్తితో మరిన్ని సదస్సులను సక్సెస్ ఫుల్ గా నిర్వహించడానికి కలిసి గట్టిగా పని చేయాలని ఆయన అన్నారు. భారతీయ చరిత్ర కాంగ్రెస్ సదస్సు విజయవంతానికి సదస్సు నిర్వహణకు ఏర్పాటైన కమిటీలు ఎవరికివారు బాధ్యతాయుతంగా పనిచేయడం వల్లనే సదస్సు సక్సెస్ అయిందని ఉపకులపతి పేర్కొన్నారు. ముఖ్యంగా పత్రికా మీడియా రంగం భారతీయ చరిత్ర కాంగ్రెస్ సదస్సు విస్తృతమైన పబ్లిసిటీ ఇచ్చారని ఇందుకు పత్రికా మీడియా మిత్రులకు ఉపకులపతి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ఆచార్య శ్రీనివాసరావు మాట్లాడుతూ యూనివర్సిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు చేయూత అందించడంతో విశ్వవిద్యాలయానికి న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ సాధించామని, అదే స్పూర్తితో భారతీయ చరిత్ర కాంగ్రెస్ సదస్సు కూడా నిర్వహించి సక్సెస్ అయినామని ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్ లోకల్ సెక్రటరీ ఆచార్య టి.మనోహర్ మాట్లాడుతూ భారతీయ చరిత్ర కాంగ్రెస్ సదస్సు నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గుడిసెలను దగ్ధం చేసిన నిందితులను శిక్షించాలి



. నవతెలంగాణ-కాజీపేట/హనుమకొండ

కాజీపేట మండల పరిధిలోని న్యూ శాయంపేటలో గల కందులబండ భూపోరాట ప్రాంతంలో సర్వే నెంబర్ 579, 599 లో సంవత్సరం క్రితం వేసిన సమారు 175 గుడిసెలను శనివారం రాత్రి దగ్ధం చేసిన దోషులను శిక్షించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి పోలీసులను, జిల్లా రెవెన్యూ యంత్రంగాన్ని కోరారు. దగ్ధమైన గుడిసెల ప్రాంతాన్ని ఆదివారం సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం పాటు నుండి నిరుపేద ప్రజలు గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తుండగా శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుడిసెలను దగ్ధం చేయడంతో ప్రజల నిత్యవసర సరుకులు, ఇతర సామాగ్రి దగ్ధమై సుమారు రూ.15 లక్షల నష్టం వాటిల్లిందని, గుడిసెలను దగ్ధం చేసిన నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పోలీస్ శాఖలను కోరడం జరుగుతుందన్నారు, అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏం.చుక్కయ్య మాట్లాడుతూ కందుల బండ ప్రభుత్వ భూమిని ఎలాగైనా కాజేయాలని కొందరు భూకబ్జాదారులు భూమిపై కన్నివేశారని, పేదలను భయభ్రాంతులకు గురిచేసి వాళ్ళను ఆప్రాంతం నుంచి వెళ్లగొట్టాలని చూస్తున్నారన్నారు. ఇప్పటికైనా మండల రెవెన్యూ అధికారులు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పేద ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వం కందులబండ భూ పోరాటాన్ని రక్షించి, గత సంవత్సర కాలంగా భూమి పై గుడిసెలు వేసుకున్న వారికి పంచి ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో సీపీఎం కాజీపేట మండల కమిటీ సభ్యులు ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్, భూ పోరాట కమిటీ సభ్యులు భాగ్యలక్ష్మి , శిరీష, లలిత రేణుక, అనుష, లక్ష్మి, జంపాల మురళి, ఉమా, విమల, సుజాత తదితరులు పాల్గొన్నారు.

కాజీపేటలో కరాటే బ్లాక్ బెల్ట్ ల ప్రధానం

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేటలోని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ మీటింగ్ హాల్‌లో కరాటే బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్‌ను స్పార్క్స్ కాయ్ ఫోటోకాన్ కరాటే అకాడమీ ఇండియా ఫౌండర్ అండ్ ఎగ్జామినర్ నాయిని సదానందం పర్యవేక్షణలో ఆదివారం నిర్వహించగ పోటీలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సదానందం బెల్ట్స్ ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే గ్రేడింగ్ టెస్టుల్లో భాగంగా హారిక, హన్సిక, లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రీకర్, తారకేశ్వర్, సామ్యూల్ దినకరన్, అశ్రిత, రియాన్, నిహాన్, రిహాన్ పటేల్, చాణక్య, అన్విక లకు ఎల్లో బెల్ట్స్, అబ్రార్ అలీ ఖాన్, గీతికప్రియ, వేదాక్షరి, కార్తికేయ, అవంతిక, నజ్మా ఫాతిమా, చింటూ లకు ఆరంజ్ బెల్టు, అహమ్మద్ జునైడ్, ఆరాధ్య, హనోక్‌లకు గ్రీన్ బెల్టు, అర్జున్ బ్లూ బెల్ట్, అఖీర్, గిరిధర్, హంసిని, గిరిష్మా , షణ్ముఖసాయిలకు పర్పుల్ బెల్టు, పురవ్ తేజ్, త్రిలోక్ లకు బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డిగ్రీ లను ప్రధానం చేయడం జరిగిందన్నారు, పిల్లలకు కరాటే పట్ల ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు అబినందనలు తెలపడం జరుగుతుందని, కరాటేతోపాటు విద్యార్థులకు మంచి జ్ఞాపకశక్తి, శారీరక ధృడత్వం, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ బ్లాక్ బెల్ట్ కో-ఎగ్జామినర్ దుర్గాప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.



వ్యక్తి ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-వేలేరు

వేలేరు మండలం షోడషపల్లి గ్రామానికి చెందిన జింకిరి కుమారస్వామి (35) తండ్రి సాయిలు అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసినట్లు సమాచారం. డాక్టర్ గంగాధర్ సూచనల మేరకు 108 సిబ్బంది పైలెట్ కృష్ణంరాజు, టెక్నీషియన్ లింగమూర్తి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ లో అడ్మిట్ చేయడం జరిగిందన్నారు. ఆత్మ హత్యాయత్నంకు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఘనంగా పెన్షనర్స్ డే ఉత్సవాలు



నవతెలంగాణ-మట్టెవాడ

పెన్షనర్స్ డే ను పురస్కరించుకొని ఆదివారం తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.88 సంవత్సరాల వయసులో యువకుడిలా సంఘం కార్యకలాపాలలో పాల్గొంటూ ఉద్యోగుల సర్వీస్ రూల్స్ పట్ల పోరాడుతూ, అపార మేధావి అయిన సంఘం అధ్యక్షుడు ఉప్పలయ్యను సహచట్టం రక్షణ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు కమలాకర్ రావు ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సంఘం అధ్యక్షులు, సన్మాన గ్రహీత, పెన్షనర్ కే ఉప్పలయ్య మాట్లాడుతూ పెన్షన్ అనేది భిక్ష కాదని ఒక ఉద్యోగి తన జీవిత కాలంలో 30 సంవత్సరాలకు పైగా ఉద్యోగం చేశాక ఉద్యోగి శేష జీవితాన్ని గౌరవప్రదంగా జీవించేందుకు ఇచ్చే భృతి పెన్షన్ అని అన్నారు. సంఘం కార్యదర్శి మాధవరావు మాట్లాడుతూ రాష్ట్రంలో సీనియర్ సిటిజనులకు చాలా హక్కులు ఉన్నాయని వాటిని వినియోగించుకొనుటకు సీనియర్ సిటిజన్స్ ప్రభుత్వ గుర్తింపు కార్డు పొందాలని వాటిని అందించేందుకు తాము సర్వదా సిద్ధంగా ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలో మొగిలి, దయాకర్, మధుసూదన్, విద్యాసాగర్, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలను
ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నూతన సంవత్సర వేడుకలను ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కే యు సిఐ అబ్బయ్య అన్నారు. సంవత్సర వేడుకలు సమీపిస్తున్న వేళ సామాన్య ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కేయూ పరిధిలోని స్థానిక పోలీసులతో పాటు ట్రాఫిక్, టాస్క్‌ఫోర్స్, షీ టీమ్స్‌తో పాటు పెట్రోలింగ్ విభాగాలకు చెందిన పోలీసులు ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారని అన్నారు. ముఖ్యంగా ఈ వేడుకలను ప్రజలు అర్ధరాత్రి 12.30 గంటల లోపు ముగించుకోవాల్సి వుంటుందని సూచించారు..పోలీసు వారు విధించే ఆంక్షలను ఎవరైన అతిక్రమించినా, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయన్నారు. ఈవేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహించుకోవాలన్నారు.

ఆంక్షలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

నవతెలంగాణ-ఆత్మకూరు



నూతన సంవత్సర వేడుకలు ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని ప్రజలకు ప్రయాణికులకు, ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదని ఆత్మకూరు సిఐ డి రవిరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం అర్ధరాత్రి, సోమవారం నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలన్నారు.ఎవరైనా ఆంక్షలు అతిక్రమించినా, ఉల్లంఘించినట్లు ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్100 నెంబర్ కు సమాచారం అందించాలని మండల ప్రజలకు సీఐ రవిరాజు విజ్ఞప్తి చేశారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ



నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముద్దునూరి బాబు కుమార్తె వివాహం ఆదివారం జరిగింది. వివాహానికి ముఖ్య అతిథులుగా ఎం పీపీ వేములపల్లి ప్రకాష్ రావు-పద్మ దంపతులు హాజరై నూతన వధూవరులకు పట్టు వస్త్రాలు అందించి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ బుస రమ-అశోక్, దేవేందర్ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో తాటికొండ యాదగిరి మృతి చెందారు. వారి కుమారునితో పదో తరగతి చదువుతున్న తోటి వి ద్యార్థులంతా యాదగిరి కుటుంబానికి రూ10.000 ఆర్థిక సహాయం అంద˝జేశారు. ఈ కార్యక్రమంలో ఉడత శశి కుమార్, అర్షం సతీష్, లక్కర్స్ రాకేష్, ఓదెల రాజు బోయ రాజకుమార్ సాయి కృష్ణ సురేష్, అర్షం ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జనగామ
సోమవారం | జనవరి 01, 2024 | www.navatelangana.com

తెల్లవార్లు చలి... తరువాత పొగ మంచు

- ఇబ్బంది పడుతున్న వాహనదారులు - 16 నుండి12 డిగ్రీలకు పడిపోయిన ఉష్ణోగ్రత

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



వాతావరణంలో ఉష్ణోగ్రత పడిపోవడంతో పల్లెలు వణుకుతున్నాయి. ప్రొద్దున్నే ప్రయాణించే ప్రయాణికులతో పాటు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, పేపర్ బాయ్, పాలు విక్రయించేవారు చలితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో ప్రొద్దున్నే నాలుగు గంటలకే చలిమంటలు కాగుతున్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కురుమ సంఘం నాయకులు

నవతెలంగాణ-జనగామ



జనగామ జిల్లా కురుమ సంఘం నాయకులు ఆదివారం ఆలేరులో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాద పూర్వకంగా కలిశారు. కురుమ సామాజిక వర్గం నుండి ఎమ్మెల్యేగా గెల్పొందిన బీర్ల ఐలయ్యను శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీర్ల మాట్లాడుతూ కురుమ సామాజిక వర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో జనగామ కురుమ సంఘం నాయకులు, జనగామ జిల్లా కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్ కురుమ, సంఘం జనగామ జిల్లా ఉపాధ్యక్షులు ఆలేటి సిద్ధి రాములు (కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ సెక్రెటరీ) అడ్వకేట్, జనగామ కురుమ సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు నోముల సోమయ్య, వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్, మంగ సత్యము మాజీ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకులు బోరెల్లి సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుడు

- జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెట్టాలని తీర్మానం
- కౌండిన్య సహకార పరపతి సంఘం నాయకులు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజనుడని, అతనిని ఒక కులానికి పరిమితం చేయొద్దని, పాపన్న అందరివాడని, జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ పేరు పెట్టాలని కౌండిన్య సహకార పరపతి సంఘం నాయకులు తీర్మానించారు. ఆదివారం సిద్దిపేట రోడ్డులోని గాయత్రి గార్డెన్స్‌లో కౌండిన్య సహకార పరపతి సంఘం (జనగామ మండలం) 3వ వార్షిక సమావేశం ఆ సంఘం అధ్యక్షులు నామాల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ దూడల సిద్దయ్య గౌడ్, సంఘం కోశాధికారి, యశ్వంతపూర్ ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్, గౌరవ సలహాదారు పెంబర్తి ఎంపిటిసి అంబాల (మూల) రవి గౌడ్, పెంబర్తి సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్, ఎర్రగొల్లపహాడ్ మాజీ సర్పంచ్ బైరగోని చంద్రం తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెడతామని హామీ ఇచ్చిందని, అంతేకాకుండా ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పొందుపరచాని గుర్తు చేశారు. గౌడ సామాజిక వర్గమంతా కాంగ్రెస్ పార్టీ గెలిచేందుకు అండగా నిలిచిందన్నారు. బహుజనుల కోసం పోరాటం చేసిన పాపన్న పేరును జనగామ జిల్లాకు పెట్టేందుకు ఎవరికీ ఏలాంటి అభ్యంతరాలు ఉండొద్దని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు ఎలికట్టే మహేందర్, నామాల రాజు, పరపతి సంఘం ప్రతినిధుల, సభ్యులు పాల్గొన్నారు. అనంతరం 2024 క్యాలెండర్ ఆవిష్కరించారు.

విరాళాల వివరాలు ప్రకటించాలి

- ఈ నెల 3న నియోజకవర్గ స్థాయి గిరిజనుల సమావేశం
- ఆలయ నిర్మాణ కమిటీని రద్దు చేయాలి
- కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండలాధ్యక్షులు భాస్కర్ నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి



సేవాలాల్ ఆలయ నిర్మాణం పేరుతో ప్రతీ తండాలో వసూలు చేసిన విరాళాల వివరాలను నియోజకవర్గస్థాయి గిరిజనుల సమక్షంలో ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్ సేవాలాల్ ఆలయ నిర్మాణ కమిటీని డిమాండ్ చేశారు. సేవాలాల్ విరాళాలు స్వాహా అనే శీర్షిక ఆదివారం 'నవతెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి లకావత్ రవితో కలిసి భాస్కర్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ ఆలయ నిర్మాణం కోసం బీఆర్ఎస్ పార్టీకి చెందిన గిరిజన నాయకులతో కమిటీని వేసుకున్నారని తెలిపారు. సేవాలాల్ గిరిజనుల ఆరాధ్య దైవమని బీఆర్ఎస్ పార్టీకి కాదన్నారు. ఆలయ నిర్మాణం కోసం రాజకీయాలకతీతంగా కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉండగా బీఆర్ఎస్ నాయకులకు మాత్రమే అవకాశం కల్పించారని విమర్శించారు. ఆలయ నిర్మాణం పేరుతో విరాళాలు సుమారు 17 లక్షల వరకు సేకరించి ఏడాది గడుస్తున్నప్పటికీ నేటి వరకు విరాళాల వివరాలను గిరిజనులకు వివరించలేదన్నారు. ప్రభుత్వం స్థలం కేటాయించినప్పటికీ ఆలయ నిర్మాణం కోసం కాంట్రాక్టర్ చదును చేసుకుంటాడని, అందుకు భిన్నంగా ఆలయ నిర్మాణ కమిటీ గిరిజనుల నుండి వసూలు చేసిన విరాళాలను వృథాగా ఖర్చు పెట్టారని విమర్శించారు. సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించేందుకు ప్రభుత్వమే నిధులను కేటాయించిందని, రాజకీయ పెద్దల మెప్పు పొందేందుకు ఆర్బాటం చేసి ప్రజల నుండి వసూలు చేసిన విరాళాలను ఎలా ఖర్చు పెడతారని ప్రశ్నించారు. విరాళాల వివరాలను నియోజకవర్గ స్థాయిలో గిరిజన నాయకుల సమక్షంలో వివరించాలని, ఈనెల 3న నియోజకవర్గస్థాయి సమావేశాన్ని పాలకుర్తిలో ఏర్పాటు చేశామని, ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులు తప్పకుండా హాజరు కావాలని సూచించారు. పార్టీలకతీతంగా నియోజకవర్గస్థాయిలో ఆలయ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ నియోజకవర్గ నాయకులు భూక్య శ్రీను నాయక్, మండల ఉపాధ్యక్షులు బానోతు రమేష్ నాయక్, గుగులోతు యాకూబ్ నాయక్, మండల నాయకులు భూక్య మల్లేష్ నాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి సీతక్క ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి దానసరి సీతక్క చేతుల మీదుగా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఆదివారం ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి ఏజెన్సీ ఉపాధ్యాయ సమస్యలు, కోర్టు కేసులను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు, ఉపాధ్యక్షులు ఈసం సురేందర్రావు, ముఖ్య సలహాదారులు, కొరస వెంకటేశ్వరరావు, కల్తీ కుమార్, మూతి బద్రి, మహబూబాద్ జిల్లా అధ్యక్షులు పెనుక ప్రభాకర్, నాయకులు గుంట సూర్యనారాయణ, కొట్టం వీరస్వామి, గట్టి శ్రీనివాస్, రేగ పాపారావు, గూడూరు మండల అధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న, మేడ వెంకన్న, రేగ సాంబయ్య, కొట్టెం రవి, మద్దెల రమేష్, దారం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరంగల్ పార్లమెంట్ స్థానం మహిళలకే కేటాయించాలి

- తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం

రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్

నవతెలంగాణ-పాలకుర్తి



వరంగల్ పార్లమెంటు స్థానం నుండి లోక్ సభకు పోటీ చేసేందుకు రాజకీయ పార్టీలు మహిళలకు అవకాశం కల్పించాలని తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రతాపగిరి విజయ్ కుమార్ రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో కల్లూరి బిక్షపతి అధ్యక్షతన జరిగిన బీసీ బహుజన సంక్షేమ సంఘం సమావేశంలో విజయ్ కుమార్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశ జనాభాలో సగభాగం వున్న మహిళలకు విద్యా, ఉద్యోగం, ఉపాధి, ఆర్థిక రాజకీయ రంగాల్లో ఏలాంటి అభివృదికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు తమ హక్కుల సాధన కొరకు దేశవ్యాప్తంగా నిరసనలు ఉద్యమాలు చేశారని తెలిపారు. మహిళలకు ప్రత్యేకంగా మహిళా బిల్లు, రిజర్వేషన్‌లు కల్పించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా పోరాటాలు నిర్వహించారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పార్లమెంటులో మహిళా బిల్లు ప్రవేశపెట్టినప్పటికీ రాజకీయ పార్టీలు సహకరించకపోవడంతో మహిళా బిల్లు ఆమోదం పొందలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన 9 సంవత్సరాల తరువాత రాజకీయ పార్టీల సహాయంతో మహిళా బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టి 34 శాతం రిజర్వేషన్‌ను పార్లమెంటులో ఆమోదింప చేశారని తెలిపారు. రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ స్థానం నుండి కూరాకుల భారతీని లోక్ సభకు ఎంపీగా పంపేందుకు రాజకీయ పార్టీలు మహిళలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, ఉన్నత విద్యా వంతురాలు, మాజీ లేబర్ కమిషనర్, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారిణి, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అనునిత్యం అందుబాటులో వుంటూ అనేక సేవకార్యక్రమాలను భారతి నిర్వహిస్తూ ప్రజల మధ్యలో ఉంటుందని తెలిపారు. గతంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఎమ్మెల్సీగా పోటీచేసిన అనుభవం ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటు స్థానాన్ని మహిళలకు కేటాయించాలని భారతికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగారం రవి, దొడ్డిపాటి శేఖర్, బర్క రాంమోహన్, పైడిపాల వెంకటేశ్వర్లు, తాటిపాముల భద్రాచారి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను కలిసిన తుడుం దెబ్బ యాక్షన్ కమిటీ

నవతెలంగాణ-గూడూరు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నిజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను తెలంగాణ తుడుం దెబ్బ యాక్షన్ బాధ్యులు, మహబూబాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న ఎట్టి వెంకన్న పినపాక క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మరియు తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి పదిగే నాగేశ్వరరావు దొర, తుడుం దెబ్బ మహబూబాద్ జిల్లా అధ్యక్షులు బొల్లి సారయ్య ఆదివాసి విద్యార్థి సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వజ్జ ప్రవీణ్ దొర, గుండాల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ పడిగే సమ్మయ్య దొర, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మంగపేట మండల కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు యలం రమేష్ పాల్గొన్నారు.

ఉద్యమ కళాకారులను మోసం చేసిన టీఆర్ఎస్

- కళాకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలి
- ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్లయ్య

నవతెలంగాణ-పాలకుర్తి



ఉద్యమ నిరుద్యోగ కళాకారులను టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసి, ఉద్యమ కళాకారుల జీవితాలతో చెలగాటమాడిందని ఉద్యమ కళాకారుల సంఘం జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు గుగ్గిళ్ళ ఎల్లయ్య విమర్శించారు. ఆదివారం పాలకుర్తిలో ఆయన మాట్లాడుతూ 2001 తెలంగాణ ఉద్యమంలో వేల మంది కళాకారులు ఆటపాటలతో ధూమ్ ధాంల ద్వారా ప్రజలను చైతన్యం చేశారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పోరాటం చేసి ఉద్యమాలు చేసిన అసలైన కళాకారులను కేసీఆర్ ప్రభుత్వం విస్మరించి 550 మంది నకిలీ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందని ఆరోపించారు. 550 మంది కళాకారుల్లో కొందరు ఉద్యమానికి సంబంధంలేని వారు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమంలో పనిచేసిన నిరుద్యోగ కళాకారులకు అండగా ఉంటామని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని, ఉద్యమంలో పనిచేసే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అన్యాయానికి గురైన కళాకారులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళాకారులకు గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. 1500 మంది నిరుద్యోగ ఉద్యమ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అవకాశం కల్పించడంతో పాటు ప్రభుత్వం చేపట్టే ప్రచార కార్యక్రమాలను సమాచార పౌర సంబంధాల శాఖ నుండి ప్రచారం నిర్వహించేందుకు ఉద్యమ కళాకారులకు అవకాశాలు కల్పించాలని కోరారు. సాంస్కృతిక సారథి పేరుతో కళారంగాన్ని నిర్వీర్యం చేశారని, ఉద్యమ కళాకారులందరినీ ఆదుకునేందుకు ప్రభుత్వం భరోసా ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో గత పాలనలో అన్యాయానికి గురైన కళాకారులందరితో సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.

నయా జోష్-2024

- గుడ్ బై ఓల్డ్ ఇయర్
- హ్యాపీ న్యూ ఇయర్-2024
- స్వాగతం పలికిన యువత





నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

తీపి చేదుల కలయికలతో కూడిన 2023 సంవత్సరానికి వీడుకోలు పలికిన యువత నూతన ఉత్సాహంతో కొత్తసంవత్సరానికి స్వాగతం పలికింది. 2024లో తమ కలలు నెరవేరాలని ఉన్నత స్థాయిలో నిలపాలని, ఇలా ఎవరికి తోచిన విధంగా వారు ఉత్సాహ పూరిత వాతావరణంలో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. యువత కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఒకరినొకరు స్వీట్లు తినిపించుకొని ఆనందోత్సాహాలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అర్ధరాత్రి వరకు స్నేహితులు బంధుమిత్రులతో ఆనందంగా గడిపి అనంతరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కాగా మితిమీరిన ఉత్సాహాన్ని పోలీసులు కట్టడి చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భద్రతా చర్యలు కట్టుదిట్టంగా చేపట్టారు.

పాత సంవత్సరానికి వీడ్కోలు

2023 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ గత స్మృతులు నెమరు వేసుకుంటూ నూతన సంవత్సరాన్ని ప్రజలు ఘనంగా స్వాగతించారు. ఆదివారం సాయంత్రం నుంచే నూతన సంవత్సర వేడుకలు ప్రారంభమయ్యాయి బేకరీలు, స్వీట్ షాపులు కిటకిటలాడాయి. బేకరీల యజమానులు ప్రత్యేక ఆఫర్లతో కేకులు అందుబాటులో ఉంచారు. ఒకరినొకరు స్వీట్లు తినిపించుకొని ఆనందోత్సాహాలతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

కిటకిటలాడిన బేకరీలు

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బేకరీలు, స్వీట్ షాపులు కిటకిటలాడాయి. మందు బాబులు వైన్ షాపుల వద్ద బారులు తీరారు. బిర్యానీతో విందులు చేసుకున్నారు. ఇంటిపట్టున ఉండే వారితో పాటు, కళాశాల యువత కేకులను ఇష్ట పడుతుండడంతో ఆర్డినరీ కేకులతో పాటు రకరకాల ఫ్లేవర్లలో కూల్ కేకులు అందుబాటులో ఉంచారు. ఆఫర్లు ప్రకటించి కస్టమర్లను ఆకట్టుకున్నారు.కేకుకేజీ రూ. 180 నుంచి 800 వరకు, స్వీట్లు రూ.400 నుంచి రూ.1000వరకు ధర పలికాయి. పై స్థాయి అధికారులకు, మిత్రులకు కేకులు బహుమతిగా అందించారు.

బోడా వంశీ నాయక్‌కు ఓయూ డాక్టరేట్

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని గుండెంగ గ్రామపంచాయతీ చర్ల తండాకు చెందిన బోడా వంశీ నాయక్‌కు ఉస్మానియా యూనివర్సిటీ ద్వారా డాక్టరేట్ పొందారు. ఏజెన్సీ మండలంలో నిరుపేద నిరుపేద కుటుంబంలో జన్మించిన గిరిజన దంపతులు బోడ మాలు ధ్వాలి ప్రథమ కుమారుడు వంశి నాయక్ గూడూరు మండలంలోని ఎస్టీ బాలుర సంక్షేమ హాస్టల్‌లో 9వ తరగతి విద్యాభ్యాసం చేశారు. తదుపరి పాపయ్యపేటలోని విశ్వప్రగతి గురుకుల పాఠశాలలో పదవ తరగతిని 2004లో, గూడూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2006లో ఇంటర్, మహబూబాబాద్‌లోని 2009 డిగ్రీని పూర్తి చేశారు. కాకతీయ యూనివర్సిటీలో పీజీ పొలిటికల్ సైన్స్ 2011-13 పూర్తి చేయడమే కాకుండా గోల్డ్ మెడల్ సాధించారు. 2014-16లో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ (మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ) ఎంఫిల్ పూర్తి చేశారు. 2016-23లో ఉస్మానియా యూనివర్సిటీలో 'తెలంగాణ రాష్ట్రంలో గిరిజన అభివృద్ధి విధానంపై ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల అధ్యయనం' అనే అంశంని సీనియర్ ప్రొఫెసర్ ఏవి సతీష్ చంద్ర పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేసిన బోడా వంశీ నాయక్‌కు డిసెంబర్ 29న ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది.

ఆయుష్మాన్, ఆరోగ్యశ్రీ చెల్లుతుందా..?

- రాజీవ్ ఆరోగ్యశ్రీ వచ్చేదెప్పుడు..?

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

గత కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి నుంచి సెప్టెంబర్ వరకు ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ పేరుతో 5 లక్షల రూపాయల భీమ హెల్త్ కార్డులను జారీ చేయగా హెల్త్ కార్డులు ప్రజలందరికీ చేరలేదు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ కార్యక్రమం ఆగిపోయింది. అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు పది లక్షల రూపాయల బీమాతో రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులను జారీ చేస్తామని ప్రకటించింది. డిసెంబర్ మూడో తారీఖున మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయల బీమా పథకంను ప్రారంభించారు.10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా కార్డులు ప్రజలకు ఎప్పుడు అందజేస్తారని ప్రజల్లో ఆందోళన చెందుతున్నారు. ఇదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అందించిన ఆయుష్మాన్ ఆరోగ్యశ్రీ కార్డులు చెల్లుబాటు అవుతాయా..? లేదా..? అని ప్రజల్లో సందేహం నెలకొంది. ప్రభుత్వం హెల్త్ కార్డులపై స్పష్టమైన ప్రకటన చేయవలసి ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన ఐదు లక్షల బీమా అమలు కాకపోగా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయల హెల్త్ కార్డు పథకం వాస్తవ రూపంలో ప్రజల ఆరోగ్యం కొరకు ఖర్చు పెట్టుటకు ఎప్పుడు అమలు చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

కొమురం భీమ్ యూత్ ఆధ్వర్యంలో కరపత్రాల ఆవిష్కరణ

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మట్టేవాడ ఏజెన్సీ గ్రామంలోని కొమురం భీం విగ్రహం వద్ద కొమురం భీమ్ యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ ఖమ్మం జిల్లాల స్థాయి కబడ్డీ,వాలీబాల్ సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను ఆదివారం సర్పంచ్ ఈసం సంధ్య సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కొమరం బీమ్ యూత్ ఆధ్వర్యంలో జనవరి 10, 11, 12న జరిగే కబడ్డీ, వాలీబాల్ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు మహబూబాబాద్, గూడూరు, కొత్తగూడ, గంగారం, బయ్యారం మండలాల స్థాయి షటిల్ క్రీడలను విజయవంతం చేయాలని కొమరం భీమ్ యూత్ సభ్యులు కోరారు. అనంతరం సర్పంచ్ సంధ్య సూర్యనారాయణ మాట్లాడుతూ క్రీడల వల్ల స్నేహ పూర్వక సంబంధాలు పెరగడంతో పాటు మానసిక ఉల్లాసాలకు తోడ్పడుతాయన్నారు. గ్రామీణ ప్రాంతంలో క్రీడా పటిమ ఉన్నప్పటికీ క్రీడాకారులు తమ ప్రతిభను బయట ప్రపంచానికి తెలిసే పరిస్థితి లేదన్నారు. ఇలాంటి క్రీడలు నిర్వహించటం వల్ల యువత తమ ప్రతిభలో ఉండాలన్నారు. ఈ క్రీడలకు ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క, మహబూబాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ , జిల్లా జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ ఖాసిం, సింగిల్ విండో చైర్మన్ చల్లా లింగారెడ్డి హాజరవుతున్నారని కావున ఈ క్రీడలలో ఉమ్మడి వరంగల్ ఖమ్మం జిల్లాల స్థాయి క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ మండలాధ్యక్షుడు లింగాల కిరణ్ కుమార్, కొమరం భీమ్ యూత్ అధ్యక్షులు ఈసం రమేష్, వాసం వీరస్వామి, ఉప సర్పంచ్ లింగాల అనిల్ వాసం ఆనంద్ కుమార్, పూనెం నరేష్,సోలం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్షంతల పంపిణీ

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలో అయోధ్య నుంచి వచ్చిన అక్షంతలను అన్ని గ్రామ కమిటీలకు ఆదివారం అందజేశారు. మండల కేంద్రంలోని చౌరస్తా నుండి చెన్నకేశవ ఆలయం వరకు శోభాయాత్ర జరిగింది. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు, పురుషులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తీర్థ క్షేత్ర ట్రస్టు జిల్లా ప్రతినిధి దొంతుల శేఖర్. మంచాల రవీందర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామాలకు ఈ రోజుతో అక్షంతలు చేరాయని, గ్రామాల వారీగా జనవరి 1 నుండి 15 వరకు వితరణ జరుగుతుందని తెలిపారు. అన్ని మండల కమిటీలు గ్రామ కమిటీలు వేయడం జరిగిందని, భక్తులు పెద్ద సంఖ్యలో సంతోషంగా పాల్గొంటున్నారని, ఈ కమిటీలు జనవరి 22 వరకు పనిచేస్తాయని, విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రాజయ్య, పెండం నాగేష్, సద్ది సోమిరెడ్డి, పురాణం రాంబాబు, దొంతుల చంద్ర మౌళి, ఏల కృష్ణ, కొండి వెంకట్ రెడ్డి, పులిగిల్ల సుఖేష్, జూకంటి గణేష్ తది తరులు పాల్గొన్నారు.



న్యాయవాదిగా పట్టా పొందిన బిట్ల గణేష్

నవతెలంగాణ-జనగామ



న్యాయవాదిగా జనగామ పట్టణానికి చెందిన ఎన్పిఆర్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బిట్ల గణేష్ పట్టా పొందారు.ఈ మేరకు శనివారం హైదరాబాదులో పట్టా సర్టిఫికెట్ పొందారు. ఈ సందర్భంగా బిట్ల గణేష్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలో (సిపిఎం) ఉంటూ వివక్షతకు గురైన వికలాంగుల హక్కుల కోసం పోరాటం తమకు ఉత్తేజం కలిగించిందన్నారు. సమాజంలో అత్యంత వివక్ష ఎదుర్కొంటున్న వర్గంలో పుట్టిన నాకు ఆత్మగౌరవం, హక్కులసాధన నినాదం ఎంతో గొప్పగా ప్రేరేపించిందని చెప్పారు. న్యాయవిద్యను నేను అభ్యసిస్తూ వికలాంగుల ఆత్మగౌరం, హక్కుల సాధనకై పోరాటం చేయడంలో చాలా సంతృప్తినిచ్చిందన్నారు.

వికలాంగులకు సమాన అవకాశాలు, రాజకీయ రిజర్వేషన్ల సాధనకోసం నిరంతర పోరాటం ఒక మార్పు అయితే,.. న్యాయవాదిగా భవిష్యత్తులో వికలాంగులతోపాటు వివక్ష, దోపి డీకి గురవుతున్న వర్గాల ప్రజలపక్షాన న్యాయవాదిగా పోరాడుతానన్నారు. న్యా యవాదిగా రానించడానికి అన్నివిధాలా సహాయ, సహకారాలు అందించి ప్రోత్సహించిన నాకుటుంబ సభ్యులకు, మిత్రులకు, పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

బలిజ సంఘ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శిగా సోమేశ్వర్

నవతెలంగాణ-పాలకుర్తి



వీరశైవ లింగాయత్ బలిజ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగామండలంలోని వల్మిడి గ్రామానికి చెందిన కడపల్ల సోమేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం వీరశైవ లింగాయత్ బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పటోళ్ల సంగమేశ్వర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సోమేశ్వర్ మాట్లాడుతూ బలిజ సామాజిక వర్గ యువత అభివృద్ధికి, విద్య ఉపాధి కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. బలిజ సామాజిక వర్గంతో జాతీయస్థాయిలో ఓబీసీ రిజర్వేషన్ సాధన కోసం జరిగే పోరాటంలో ముందుంటానని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం లింగాయత్ లింగ బలిజలను ఓబీసీ జాబితాలో చేర్చకపోవడం వల్ల విద్య ఉపాధి అవకాశాల్లో తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐక్యతతోనే బలిజ సామాజిక వర్గ సమస్యల పరిష్కారం సాధ్యమని తెలిపారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర నాయకులకు సోమేశ్వర్ కృతజ్ఞతలు తెలిపారు.

కొండా మురళిని కలిసిన వెంకన్న

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రముఖ కాంట్రాక్టర్, లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి మాజీ అధ్యక్షులు వర్రె వెంకన్న ఆదివారం మాజీ ఎమ్మెల్సీ కొండ మురళిని మర్యాద పూర్వకంగా కలిసి 2024 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ 4
మహబూబాబాద్
సోమవారం | జనవరి 01, 2024 | www.navatelangana.com

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో 45 మంది లబ్ధిదారులకు 18,32,000 విలువగల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహబూబ్ పాషా వార్డు కౌన్సిలర్ సలీం, సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ లక్ష్మణ్ నాయక్, బండమీద సంపత్, బానోత్ రాము, అసిఫ్ అలీ పాల్గొన్నారు.

సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రజాపాలన దరఖాస్తుల పంపిణీ

నవతెలంగాణ-బయ్యారం



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నెల రోజులకే ఐదు గ్యారంటీలను అమలు చేస్తున్న సందర్భంగా ప్రజా పాలన దరఖాస్తు ఫారాలను ఆదివారం మండలంలోని వెంకట్రాంపురం గ్రామపంచాయతీ సర్పంచ్ నీలమ్మ రాము నాయక్ ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర చారి, వార్డు సభ్యులు జక్కుల దేవేశ్వరరావు, వల్లాల వెంకన్న, అత్తునూరి కొండయ్య, మందనపు రాజు, తాటి స్వరూప, వెంకటలక్ష్మి, జంపాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ హక్కులు, చట్టాలు కాపాడాలి

- ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్

నవతెలంగాణ-గూడూరు



ఆదివాసీ హక్కులు చట్టాలను కాపాడాలని ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి సీతక్కను ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయ్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోటే రవి, రాష్ట్ర నాయకులు ఐలబోయిన వీరయ్య, రేగ పాపారావు, ములుగు జిల్లా అధ్యక్షులు పోడెం ప్రసాద్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, నాయకులు పెనుక ప్రభాకర్, ముయ్యబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులు ఇంటింటికి అందించాలి

నవతెలంగాణ-గార్ల

రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తులను ప్రతీ ఇంటికి తిరిగి కుటుంబాలకు అందించాలని డివైఎఫ్ఐ మండల నాయకులు బాదం రాజేష్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ప్రజా పాలన దరఖాస్తు ఫారాలు ఇంటింటికి తిరిగి అందించాలని ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ మేజర్ గ్రామ పంచాయతీలో పంచాయతీ సిబ్బంది ఇష్టం వచ్చినట్లుగా ద్విచక్ర వాహనాలపై తిరిగి రోడ్డు మీదకి వచ్చి ఇంట్లో ఉన్న వాళ్లకు ధరఖాస్తులు ఇవ్వకుండ వెళ్తుండడంతో దరఖాస్తు దారులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజాపాలన దరఖాస్తు ఫారాలు ఇవ్వలేదని బాధితులు పంచాయతీ అధికారి దృష్టికి తీసుకువెళ్ళిన పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గార్ల గ్రామ సభకు ముందే అర్హులైన ప్రతీ దరఖాస్తు దారునికి దరఖాస్తులు అందే విధంగా కృషి చేయాలని, చదువు రాని నిరక్షరాస్యుల కొరకు దరఖాస్తులు రాయడానికి, దరఖాస్తు దారులు ఏలాంటి ఇబ్బందులు పడకుండా దరఖాస్తులు ఇవ్వడానికి ప్రత్యేక కౌంటర్‌లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.

రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్వర్యంలో ఎస్ఐకి శుభాకాంక్షలు

నవతెలంగాణ-గార్ల



మండలంలో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఎన్.జీనత్ కుమార్‌కు రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్వర్యంలో స్థానిక పోలీసు స్టేషన్‌లో ఆదివారం కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ కన్వీనర్ సిహెచ్. కోండల్ రావు, కో-కన్వీనర్ వి.ప్రణయ్ కృష్ణ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పార్టీలు, స్వచ్ఛంద సంస్థలకు అతీతంగా రాజ్యాంగ బద్దంగా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని ప్రజలకు చేరువ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ముందుగా ఎస్సై జీనత్ కుమార్‌ను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వి.కొండయ్య, వి.శ్రీను, వి.చందు, కె.నరేష్, రణధీర్, వి.మహేష్, వి.వీనిత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ

నవతెలంగాణ-గార్ల



జస్ట్ ఫర్ లివింగ్ సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాల నుండి అనేక ప్రజా సేవలు చేయడం అభినందనీయం అని ఎస్సై ఎన్. జీనత్ కుమార్, ప్రభుత్వ వైద్య అధికారి రాజ్ కుమార్ జాదవ్, సోసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, ఎంపిటీసి మాళోత్ వెంకట్‌లాల్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూరి బా పాఠశాలలో ఆదివారం జస్ట్ ఫర్ లివింగ్ సొసైటీ అధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా ప్యాడ్‌లు, పెన్నులు, నోట్ బుక్‌లను పంపిణీ చేసి మాట్లాడారు. పరులకు సహకారం చేయాలనే ధృడమైన సంకల్పంతో స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవలు చేయడానికి శ్రీ కారం చుట్టి అమలు చేయడం పలువురికి స్పూర్తిగా నిలుస్తుందని చెప్పారు. స్వచ్ఛంద సంస్థలు అందజేస్తున్న ఇలాంటి సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నతమైన విద్యను అభ్యసించి తమ తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సై బానోత్ వెంకన్న, వివిధ పార్టీల నాయకులు కందునూరి శ్రీనివాస్, గంగావత్ లక్ష్మణ్ నాయక్, జి.వెంకటరెడ్డి, జె.శ్రీనివాస్, పాఠశాల ఎస్‌వో ఉషారాణి, జస్ట్ ఫర్ లివింగ్ సొసైటీ నిర్వహకులు గంజి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడిగా ఏర్పుల మహేందర్

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని నైనాల గ్రామానికి చెందిన ఏర్పుల మహేందర్‌ను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జిల్లా యాకన్న తెలిపారు. మండల కేంద్రంలోని ఆదివారం జిల్లా నాయకులు బాలాజీ నాయక్ లక్ష్మారెడ్డి మద్ది రాజేష్‌లతో కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తల సమస్యల మీద నిరంతరం పోరాడి కాంగ్రెస్ పార్టీ తెలిపే లక్ష్యంగా పనిచేసినందుకు పార్టీలో చురుకైన వ్యక్తిగా కొనసాగినందున అతనిని గుర్తించి ఆ గ్రామ శాఖ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా ఏర్పుల మహేందర్‌ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన గ్రామ శాఖ అధ్యక్షుడు ఏర్పుల మహేందర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెరుమాండ్ల గుట్టయ్య మాజీ సర్పంచ్ యాక సాయిలు, నాయకులు దాసరి ప్రకాష్, ఏర్పుల వెంకట మల్లు పాల్గొన్నారు.

వెంకటరమణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బయ్యారం


మండలంలోని కొత్తగూడెం సర్పంచ్ చింత వెంకటరమణ అత్త అనారోగ్యంతో ఆదివారం మరణించగా వారి మృతదేహానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, ఎంపీటీసీ సనప సోమేష్, పోలెబోయిన వెంకటేశ్వర్లు, భూక్య ప్రవీణ్ నాయక్, ప్రభాకర్ రెడ్డి, భూక్య రవి నాయక్, మంగీలాల్ నాయక్, చాగర్లమూడి భాస్కర్, రమేష్, రేఖ ఉప్పలయ్య, సురేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



బేడ బుడగ జంగాలకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వాలి

- సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన జాతీయ నాయకులు

నవతెలంగాణ-తొర్రూరు



ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్న బేడ, బుడగ జంగాల సామాజిక వర్గాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకొని గవర్నర్ కోటలో ఎమ్మెల్సీ, ఎస్సీ, ఎస్టీ కమిషనర్ చైర్మన్, సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని అఖిలభారత బేడ బుడగ జంగాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చింతల యాదగిరి, జాతీయ ప్రధాన కార్యదర్శి తూర్పాటి పాండులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. బేడి, బుడగ జంగాల సంఘ నాయకులు ఆదివారం హైదరాబాదులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రెటరీలను మర్యాదపూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రిగా నియమితులై సుపరిపాలన అందిస్తున్న రేవంత్ రెడ్డికి జంగాల నాయకులు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక వర్గ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్సీ, రాజ్యసభ పదవుల పంపకాల్లో బేడా, బుడగ జంగాల నాయకులకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. ఖాళీ అయిన స్థానాల్లో బేడా, బుడగ జంగాల నాయకులకు పదవులు ఇచ్చే విషయాన్ని పరిశీలించాలన్నారు. ఈ సందర్భంగా చింతల యాదగిరి, తూర్పాటి పాండు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి బేడ, బుడగ జంగాలు సామాజికంగా, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్రంలో సుమారు 20 లక్షల మంది బేడ, బుడగ జంగాలు ఉన్నారని, రాజకీయ పార్టీలు తమను ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేస్తున్నాయని గుర్తు చేశారు.

రాజకీయ పదవుల పంపకాల్లో జంగాలకు అన్యాయం జరుగుతుందని, ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో బేడ, బుడగ జంగాలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని తెలిపారు. సామాజిక వర్గ సమస్యలపై అపార అనుభవం ఉన్న రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండటం శుభపరిణామమని తెలిపారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో బేడ, బుడగ జంగాల ప్రజలు, దళిత,పేద వర్గాలు అభివృద్ధి చెందుతాయనే సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలలో బేడ బుడగ జంగాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చిత్తరి అనంతయ్య, ఆర్గనైజర్ కార్యదర్శి కడమంచి ముత్తయ్య, జాతీయ ఉపాధ్యక్షుడు మోటం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు టీఎస్ యూటీఎఫ్ చేయూత అభినందనీయం

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



అనారోగ్యం ప్రమాదాలు ఆకస్మిక మరణాలతో ఉపాధ్యాయ కుటుంబాలు రోడ్డున పడకుండా టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ ద్వారా చేయూతని ఇవ్వడం అభినందనీయమని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్‌లో బాలికలు ఉన్నత పాఠశాలలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ.మురళీకృష్ణ అధ్యక్షతనటీఎస్ యుటిఎఫ్ సభ్యురాలు కందుల అనూష సంస్మరణ సభనిర్వహించారు. మహబూబాబాద్‌లో టీఎస్ యూటీఎఫ్ సభ్యురాలు ప్రభుత్వ ఉపాధ్యాయురాలు కందుల అనూష సంస్మరణ సభలో అనూష భర్త కందుల నరసయ్యకు, వారి పిల్లలకు ఆరు లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు అందజేశారు. నరసింహులపేట మండలం బొజ్జన్నపేట ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జిటి ఉపాధ్యాయులు కందుల అనూష గత నెలలో మృతి చెందారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎఫ్‌డబ్ల్యూఎఫ్ ద్వారా ఉపాధ్యాయులు ఆర్థిక సహకారం అందించడంతో వచ్చిన డబ్బులను ఈ సభలో కందుల అనూష కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్‌రావు మాట్లాడారు. విద్యార్థి దశ నుండి ఉద్యమాల ద్వారా వచ్చిన ఉపాధ్యాయులు టీఎస్ యూటీఎఫ్‌లో ఉన్నారని వారి ఉద్యమ భావజాలంతోనే ఉపాధ్యాయ వర్గానికి అండదండగా ఉంటున్నారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2004 నుంచి ఉపాధ్యాయులకు పెన్షన్ అందకుండా పోతుందని ఆక్రమంలో టీఎస్ యూటిఎఫ్ సంఘం బాధ్యతాయుతంగా వ్యవహరించి తమ సంఘం సభ్యులతో కుటుంబ సంక్షేమ నిధి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అలా ఏర్పాటు చేసిన కుటుంబ సంక్షేమ నిధి ద్వారానే ఈరోజు కందుల అనూష కుటుంబానికి లబ్ది చేకురిందన్నారు. ఉపాధ్యాయ సంఘాలు తమ సంఘంలోని సమస్యలు హక్కులు పరిష్కారంతోపాటు విద్యారంగ అభివృద్ధికి ఉపాధ్యాయులు, విద్యారంగా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయ సంఘాలు సంఘం బలోపేతానికి సామాజిక అభ్యున్నతికి పని చేయాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయ సంఘాలపై స్వేచ్ఛా నిర్బంధం తొలగించబడిందని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య సమాజంలో ప్రజలు ఎప్పటికప్పుడు మార్పు కోరుకుంటున్నారని ప్రజల ఆలోచన విధానానికి అనుకూలంగా విద్యార్థులను భవిష్యత్తులో ఉన్నతంగా తీర్చిదిద్దేలా ఉపాధ్యాయ సంఘం కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయ రంగ సమస్యలైనా సిపిఎస్ రద్దు 317 జీవో రద్దు కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే.జంగయ్య మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఉపాధ్యాయ రంగంలో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలోనే కుటుంబ సంక్షేమ అనేది ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గత ఏడాది మే నెలలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో కుటుంబ సంక్షేమ నిధికి రూపకల్పన చేయగా 2023 జూలై ఫస్ట్ నుంచి ఈ పథకం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఒకరి కోసం అందరం అందరి కోసం ఒకరు అనే నినాదంతో ఈ పథకాన్ని చేపట్టినట్టు తెలిపారు, టీఎస్ యూటీఎఫ్ సంఘం సభ్యులందరూ ఒక కుటుంబాల్లాగా జీవించాలని ఏ ఒక్కరికి ఈ కష్టం వచ్చినా అందరూ ఆదుకోవాలని సదుద్దేశంతో ఈ పథకాన్ని చేపట్టినట్లు తెలిపారు. గతంలో కూడా టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నష్టపోయిన కుటుంబాన్ని ఆదుకున్నామని గుర్తు చేశారు.

అయితే భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమం ఒక క్రమ పద్ధతిలో జరగాలని నినాదంతో టీఎస్ యూటీఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టీఎస్ యూటీఎఫ్ సంఘంలోని సభ్యులు ఏ కారణం చేతనైనా మరణిస్తే ఆ కుటుంబానికి సంఘం తరపున ఆరు లక్షల రూపాయలు అందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ రంగ సమస్యలు పరిష్కారం కోసం విద్యారంగ సమస్యల కోసం టీఎస్ యూటీఎఫ్ నిరంతరం శ్రమిస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జి.నాగమణి, డిఇఓ పీ.రామారావు, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కోశాధికారి జీ.నాగమణి, యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మల్లారెడ్డి, కే.సోమశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్, ప్రధానోపాధ్యాయులు ఆరుద్ర వెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లా నాయకులు ఎన్. స్వప్న బండి నరసింహారావు, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ జిల్లా కన్వీనర్ డి.హుస్సేన్, ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర మేనేజర్ రాములు, డిఇఓ ఆఫీస్ కోఆర్డినేటర్ సంతోష్, కందుల అనూష భర్త కందుల నరసయ్య, జిల్లా, మండలాల నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేస్తున్న బీజేపీ

- సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

నవతెలంగాణ-మహబూబాబాద్



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశ రాజ్యాంగ వ్యవస్థను ధ్వంసం చేస్తూ నిరంకుశ నిర్బంధ పాలన కొనసాగిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ విమర్శించారు. ఆదివారం సీపీఎం మహబూబాబాద్ మండల పార్టీ సమావేశం ఇస్లావత్ జోగియా నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ దేశ సమైక్యత సమగ్రతను కాపాడటమే తమ ధ్యేయమని శ్రీనివాస్ అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను ధ్వంసం చేసిందని విమర్శించారు. దేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులన్నీ ఏకం కావాలని వారు పిలుపు నిచ్చారు. మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి, పోరెడ్డి వెంకన్న, ఎండి యాకూబ్, చేపూరి గణేష్, నాగెల్లి సురేష్, బుర్ర వెంకన్న, శేషం ప్రశాంత్, మచ్చ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మోడీని గద్దెదించడమే కమ్యూనిస్టుల కర్తవ్యం కావాలి : సీపీఎం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కేంద్రంలో పరిపాలిస్తున్న మోడీ నియంతృత్వానికి, వ్యతిరేకంగా కమ్యూనిస్టుల ఐక్య పోరాటం కొనసాగించి ఆ ప్రభుత్వాన్ని గద్దె దించడమే కమ్యూనిస్టుల కర్తవ్యం కావాలని సీపీఎం మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, సీపీఎం మండల కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆపార్టీ కేసముద్రం మండల కమిటీ సమావేశం చాగంటి కిషన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాపారావు, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవిష్యత్తులో కమ్యూనిస్టులు బలపడి నూతన సమాజాన్ని ఆవిష్కరించాలని అందుకు నిరంతరం ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కేసముద్రం మండల కేంద్రంలో గత అధికార పార్టీ నేతలు ఆక్రమించిన ప్రభుత్వ భూమిని తక్షణమే అధికారులు స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు బొబ్బాల యాకుబ్ రెడ్డి కావటి నరసయ్య, తాడబోయిన శ్రీశైలం, జల్లే జయరాజ్, కోడిశాల వెంకన్న, జాటోత్ వెంకన్న, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా పని చేసి విద్యాభివృద్ధికి కృషి చేయండి

- ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



పదేండ్ల తర్వాత తెలంగాణలో ప్రజాస్వామిక పాలనను అందిస్తున్నామని టీచర్లు స్వేచ్ఛగా పనిచేసి విద్యారంగ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పిలుపు నిచ్చారు. టీపీటీఎఫ్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సావిత్రి బాయి పూలే సహకార పరపతి సంఘం ఆరవ వార్షిక సమావేశం ఆ సంఘం అధ్యక్షులు యాకయ్య అధ్యక్షతనఆదివారం టీపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో, తండాలో ప్రభుత్వ బడి ఖచ్చితంగా ఉండాలని, మూసివేసిన బడులను తెరిపించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తుచేశారు. బాధ్యతలకు నిబడుతూ, హక్కుల కోసం కొట్లాడే, సామాజిక బాధ్యత కలిగిన టీపీటీఎఫ్ లాంటి సంఘాలు సమాజానికి చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధోజు కవిత, జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, జిల్లా నాయకులు బలాష్టి రమేష్, సోమ విష్ణువర్ధన్, ఏ సువర్ణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, బోళ్ల మల్లారెడ్డి, పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి కోడెం శ్రీనివాస్, కోశాధికారి చెన్నూరి శ్రీనివాస్, మండల అధ్యక్ష కార్యదర్శులు రాచకొండ ఉపేందర్, సజ్జనం విద్యాసాగర్ నాయకులు బి.రాజు, బి.అంజయ్య, ఏ.గోవర్ధన్, డి.మల్లయ్య, డి.మోహన్, జి.అనిత, ఎం.కవిత, సిహెచ్ శ్రీలత, జబరలాల్, కే. లింగారెడ్డి, రాజేందర్, సరిరాం, కార్తీక్ రఫిక్, శ్రీనివాస్, మురళి, రవి, రమేష్, శంకర్, నరేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామ అక్షితల శోభాయాత్ర

- 32 గ్రామాల్లో, పట్టణంలోని 16 వార్డుల్లో అక్షితల వితరణ

నవతెలంగాణ-తొర్రూరు

పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి ఆదివారం శోభాయాత్ర నిర్వహించినట్లు నిర్వాహకులు చలువాది సత్యనారాయణ, శివకుమార్, నాళ్ళ కృష్ణమూర్తి, కుమారస్వామి, ఇమ్మడి రాంబాబులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత జనవరి 22న అయోధ్యలో బాల రామయ్య విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అయోధ్య నుండి సీతారామచంద్రుల వద్ద పూజించ బడిన అక్షితల కలశాలు, ఫోటోలు అందుకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను పట్టణంలో సన్నాయి మేళాలు, భాజా భజంత్రీలతో శోభాయాత్రగా నిర్వహించామని తెలిపారు. రామనామ భజనలతో అంతా రామమయం అనే నినాదంతో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి తెల్లటి వస్త్రాలు ధరించి ప్రతీ ఒక్కరూ సాంప్రదాయ బద్ధంగా రామ కార్యంలో పాల్గొన్నారని, జనవరి 1 నుండి మండలంలోని గ్రామాలలో, పట్టణంలోని అన్ని వార్డుల్లో గడపగడపకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు, ఆలయాల నిర్వాహకులు, భక్త మండల్లు పాల్గొనాలని కోరారు. ఈ శోభయాత్ర కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ బాధ్యులు చలువాది సత్యనారాయణ, శివకుమార్, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్వాహకులు డాక్టర్ కే.గీతా రాజేందర్ రెడ్డి, తమ్మెర లక్ష్మీనర సింహారావు నాళ్ల కృష్ణమూర్తి, మల్యాల వెంకటేశ్వర్‌రావు, విశ్వేశ్వరరావు, దారం కుమార స్వామి, పూసలశ్రీమాన్, సుందర్ సత్సంగ్ బాధ్యులు ఏ.మోహన్ రెడ్డి,మాతృ మండలి బాధ్యురాలు మాశెట్టి జమున, కేవ్ సింగ్, చలువాది ఉపేందర్, విజయ్ భాస్కర్, డాక్టర్ రామారావు, వెంకటేశ్వర్లు, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రతీ ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మహబూబాబాద్ యందు ఉషోదయ వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ సమావేశం అధ్యక్షులు పాలబిందెల మల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ క్యాలెండర్ శాశ్వత దాత డాక్టర్ సిహెచ్ దేవి రెడ్డి హాజరై, ప్యాకెట్ క్యాలెండర్, 2024 వాల్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ ప్రతీ ఒక్క పౌరుడు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఉషోదయ వాకర్ అసోసియేషన్‌లో సభ్యుడిగా ఉన్నందుకు గర్వపడుతున్నాని, ప్రతీ సంవత్సరం శాశ్వతంగా క్యాలెండర్ రూపకల్పనకు ఆర్థిక, హార్దిక సహకారం అందజేస్తానని వాగ్దానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు బి.రవీంద్ర గుప్తా, ప్రధాన కార్యదర్శి ఆకుల శంబయ్య, కోశాధికారి తండా సదానందం, బాధ్యులు నల్లు సుధాకర్ రెడ్డి, సోమ గోవర్ధన్, కళ్లెం వెంకట్ రెడ్డి, ఇమ్మడి కృష్ణమూర్తి, నాల్ల లక్ష్మి నరసింహారావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

జనవరి 3న పాలకుర్తికి సీఎం రాక..?

నవతెలంగాణ-తొర్రూరు



పాలకుర్తి నియోజకవర్గానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 3న రానున్నట్లు సమాచారం. ఈ మేరకు నియోజకవర్గంలోని తొర్రూరు మండలం గుర్తూరు గ్రామంలో 70 ఎకరాల స్థలంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమానికి హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఇప్పటికే పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల ఎస్ఎస్సి రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పాలకుర్తి నియోజకవర్గంలో జరుగు కార్యక్రమానికి ఆహ్వానించారు.

ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ సెంటర్ ప్రారంభమైతే ఏటా 15 వేల మందికి యువతకు ఉపాధి లభించే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి హోదాలో పాలకుర్తి నియోజకవర్గానికి తొలిసారిగా రేవంత్ రెడ్డి రానున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించిన వారిలో అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి దంపతులు, కాంగ్రెస్ నాయకులు తిరుపతి రెడ్డి ఉన్నారు.

ఆర్టీసీ బస్సు, డీసీఎం వ్యాన్ ఢీ.. వ్యాన్ డ్రైవర్ మృతి

- ఆర్టీసీ డ్రైవర్ తోపాటు ప్రయాణికులకు గాయాలు

నవతెలంగాణ-రేగొండ

ఆర్టీసీ బస్సు కార్గో వ్యాన్ ఢీకొనడంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని కొత్తపల్లి-బి గ్రామ సమీపంలో జరిగింది. రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి కథనం ప్రకారం ఆదివారం తెల్లవారుజామున ఫ్లిప్కార్ట్ సంస్థకు చెందిన కార్గో వ్యాన్ కరీంనగర్ నుండి భూపాల్ పెల్లికి వెళ్తున్నది. ఈ క్రమంలో భూపాలపల్లి నుండి హనుమకొండ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా ఢీకొట్టడంతో కార్గో వ్యాన్ డ్రైవర్ ఈర్ల ప్రేమ కుమార్ (29) అక్కడికక్కడే మృతిచెందాడు. ఆర్టీసీ డ్రైవర్ వీరబోయిన రమేష్‌కు తీవ్ర గాయాలు కాగా బస్సులో ఉన్న కండక్టర్‌తో పాటు పలువురి ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. గాయాల పాలైన వారిని ఎంజీఎంకు తరలించారు. మృతి చెందిన డీసీఎం డ్రైవర్ పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన వాసిగా గుర్తించారు. కాగా వ్యాన్ డ్రైవర్ ప్రేమ్ కుమార్ సోదరుడు ఈర్ల రాజేష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసినట్టు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. కాగా రోడ్డు ప్రమాదానికి మంచు కురవడమే కారణమని స్థానికులు చర్చించుకుంటున్నారు.

అభివృద్ధికే పెద్ద పీట...

- కాంగ్రెస్ పాలనే ప్రజలకు శ్రీరామరక్ష...
- ప్రగతి పథంలో భూపాలపల్లి
- పాలకుడిని కాదు.. ప్రజా సేవకుడిని
- అవినీతికి తావు లేకుండా చేస్తా..
- మాస్టర్ ప్లాన్ అమలుకు ప్రత్యేక ప్రణాళికలు
- పేదరిక నిర్మూలనకు ప్రత్యేక కృషి
- విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి
- రైతును రాజు చేయడమే ప్రధాన లక్ష్యం
- యువత కు ఉపాధికి ప్రోత్సాహం...
- అందుబాటులో ఉంటా అండగా నిలుస్తా...
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

'గ్రామ సర్పంచ్ నుండి నేడు ఎమ్మెల్యేగా ప్రజలలో ఒకడిగా ఉన్నా. ప్రతిపక్షంలో ఉండి సమస్యలు తెలుసుకొని ఏ ఊరికి ఏమి కావాలో ప్రాధాన్యతా క్రమంలో పరిష్కారానికి కొట్లాడిన. ఇక నుంచి నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళిక తయారుచేసి ప్రజ ల అభీష్టం మేరకు ముందుకుపోతా.. అభివద్ధికే పెద్దపీట వేస్తా, పాలకుడిని కాదు.. సేవకుడిలా పని చేస్తా అవినీతికి తావు లేకుం డా చేయడంతో పాటు పేదరిక నిర్మూలనకు ప్రత్యేక కషి చేస్తూ, మాస్టర్ ప్లాన్ అమలుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తూ.. రైతును రాజు చేయడమే లక్ష్యంగా పనిచేస్తూ. అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తూ నా మార్క్ అభివృద్ధి ఏమిటో చూపిస్తా..' అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత 10 సంవత్సరాలు కుటుంబ పాలన కొనసాగింది. దోచుకోవడం దాచుకోవడం తప్ప ఒరిగిందేమీ లేదు. ఇక కాంగ్రెస్ పాలనే ప్రజలకు శ్రీరామరక్ష, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డితోపాటు రాష్ట్ర మంత్రుల ఆశీస్సులతో నియోజకవ ర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా. అలుపెరుగని బాటసారి... నిరంతర శ్రామికుడు, నాడు గ్రామ సర్పంచ్ నుండి నేడు ఎమ్మెల్యే వరకు 30 ఏండ్లుగా ప్రజాక్షేత్రంలో ఓడిన, గెలిచిన నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా కష్టంలో ఉన్నాం సత్తన్న అంటే ఎంత దూరమైనా సమయం సందర్భం ఏదైనా వస్తున్నా అంటూ అక్కడికి చేరుకొని నేనున్నానంటూ భరోసానిచ్చే తొలిసారిగా నూతనంగా గెలుపొందిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని 'నవతెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూ...

నవతెలంగాణ-భూపాలపల్లి

నవతెలంగాణ: కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఏమనుకుంటున్నారు?

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు : గత పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన చూశారు. గత పాలకులు దాచుకోవడం దోచుకోవడం తమ ఆస్తులు పెంచుకోవడానికి పాలించారు. ఇది గమనించిన ప్రజలు స్వరాష్ట్రంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ నేతత్వంలో కాంగ్రెస్ తోనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని గమనించారు. కాంగ్రెస్ 6 గ్యారంటీల మేనిఫెస్టో ను ప్రజలు పూర్తిగా నమ్మారు. అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ కు పట్టం కట్టారు. రేవంత్ రెడ్డి చేతిలోనే రాష్ట్రం సురక్షి తంగా ఉంటుంది. ఆయనకు మాత్రమే సమస్యలపై అవగాహన, చిత్తశుద్ధి ఉన్నది. వాటిని పరిష్కరించగలడనే నమ్మకం ప్రజల్లో ఉన్నది. కాబట్టి రేవంత్‌రెడ్డి తెలంగాణకు శ్రీరామరక్ష. ఏ గ్రామానికి వెళ్లిన మాకు స్పష్టంగా తెలుస్తున్నది.

నవతెలంగాణ : 6 గ్యారెంటీల అమలు ఎలా ఉంది ?

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా 6గ్యారంటీల అమలుకు శ్రీకారం చుట్టడం జరిగింది. ప్రభుత్వం ఏర్పడిన మరుసటి రోజు నుండే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ అమలు చేయడం జరుగుతుంది. గత నెల 28వ తేదీ నుండి ఈనెల 6 తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుంది. అనంతరం దరఖాస్తులన్నింటిని పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.

నవతెలంగాణ : ఎమ్మెల్యేగా ప్రజల ముందుంచే అభివృద్ధి ఎజెండా అంశాలేమిటీ?

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు: ప్రజలు ఆదరించి ఆశీర్వదించి గెలిపించారు. భూపాలపల్లి నియో జకవర్గంలో సత్తన్న మార్క్ అభివద్ధిని చూపిస్తా.. సీఎం రేవంత్ రెడ్డి ఆశీస్సులతో నియోజకవర్గ కేంద్రం అభివద్ధికి పెద్దఎత్తున నిధులు తెస్తా. తొలి ప్రాధాన్యతగా భూపాలపల్లి పట్టణ కేంద్రంలో నెలకొన్న సమస్యలపై సమీక్షిస్తా భూపాలపల్లిలో వాహనాలు అధికంగా ఉంది. వీటి మరమ్మ తులకు వరంగల్ కు వెళ్లాల్సి వస్తోంది. ఇది వేలాదిమంది వా హనదారులకు సమస్యగా మారింది. భూపాలపల్లిలోని ఆటోనగర్ ఏర్పాటుకు కషిచేస్తా. పట్టణంలోని వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాన్ని గుర్తిస్తా. గణపురం మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు ఘనప సముద్రం ఒక ట్యాంకుబండ్ గా చేయాలని కళ. అదేవిధంగా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లోని గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుకు కృషి చేస్తాం.

నవతెలంగాణ :నియోజకవర్గంలో అభివృద్ధి ప్రాధాన్యతా అంశాలు ఏమిటీ?

గండ్ర సత్యనారాయణరావు: నియోజకవర్గ సమగ్రాభివృద్దే లక్ష్యం,ప్రధానంగా విద్య, వైద్యం, ఆరోగ్యం,ఉద్యోగ, ఉపాధి అవకాశాల పెంపు. విద్య, వైద్యానికి పెద్దపీట వేస్తా. ప్రభుత్వ ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి కషి చేస్తా, వంద పడకల ఆస్పత్రి తోపాటు మెడికల్ కళాశాల, సింగరేణి ఏరియా ఆసుపత్రులలో వైద్య అధికారులను సిబ్బందిని ఏర్పాటు చేయడంతో పాటు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ దీటుగా అన్ని సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తా.

నవతెలంగాణ : నియోజకవర్గ ప్రజలకు మీరిచ్చే సందేశం ఏమిటీ?

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు: ప్రజా సమస్యల పరిష్కారమే నా వ్యాపారం. అవినీతికి దూరంగా ఉంటూ నిజాయితీగా పనిచేస్తా. తప్పు పని చేయను ప్రజలకు తలవంపులు తెచ్చేలా వ్యవహరించను. ఎమ్మెల్యే అంటే సత్తన్న లెక్క ఉండాలని అనిపించుకుంటా, ప్రభుత్వ సంక్షేమ, అభివద్ధి ఫలాలను ప్రజలకు అందించడమే నా లక్ష్యం, నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, సమస్యలు తెలుసు, వాటి పరిష్కారం తెలుసు. ప్రజలు ఆశీర్వదించి గెలిపించారు. పల్లె, పట్టణ ప్రగతి ప్రణాళిక మాదిరిగానే గ్రామ అభివృద్ధి ప్రణాళిక, నియోజకవర్గ అభివృద్ధి ప్రణాళిక తయారు చేసుకొని అమలు చేస్తా. నియోజకవర్గంలో సొంత భవనాలు లేని గ్రామ పంచాయతీ కార్యాలయాలు అంగ న్వాడి ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ అధికారిక భవనాలు నిర్మిస్తాం. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందేలా చేస్తాం..

నవతెలంగాణ: జిల్లా నిధులపై ఎలా స్పందిస్తారు?

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు: సీఎస్ఆర్ నిధులు జిల్లా అభివద్ధికే కేటాయిస్తాం..నియోజకవర్గంలో బొగ్గు, ఇసుక, విద్యుత్ ఉత్పత్తి లాంటి పరిశ్రమలు, ఖనిజ సంపదలున్నాయి. వీటి ద్వారా లభించే సీఎస్ఆర్, డీఎంఎఫ్ నిధులు నియోజకవర్గ అభివద్ధికే ఖర్చు చేస్తా. ప్రభుత్వం టీయూఎఫ్ ఐడీసీ నిధులను అప్పుగా తీసుకొచ్చి అభివద్ధి చేస్తుంటే.. సీఎస్ఆర్, డీఎం ఎఫ్టీ నిధులను మంత్రులు తమ నియోజకవర్గాలకు తరలించుకుపో యారు. ఇకనుండి అలా జరగకుండా నియోజకవర్గంలో అవస రమైన విద్య వైద్యంతోపాటు ప్రజలకు అవసరమయ్యే విధంగా ఖర్చు చేస్తాం. పేదల నుంచి లాక్కున్న భూములకు విముక్తి కల్పిస్తా.

నవతెలంగాణ : రైతులకు మీరిచ్చే భరోసా ఏమిటి ?

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు: భూపాలపల్లి నియోజకవర్గంలో 27జూలై 2023న ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగాఎప్పుడు లేని విధంగా 63 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడం వల్ల నియోజకవర్గంలో 162 చెరువులు తెగిపోవడం, చెరువులతో పాటు ట్యాంకులు కూడా దెబ్బతిన్నాయి. భూపాలపల్లి, ఘణపురం చిట్యాల, రేగొండ, టేకుమట్ల, మొగుళ్ళపల్లి శాయంపేట, గోరుకొత్తపల్లి, మండలాల్లో భారీ వరదల కారణంగా దెబ్బతిన్న ఆయకట్టు చెరువుల పునరుద్ధరణ కోసం తక్షణ మరమ్మత్తుల కోసం నిధులను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాం. నియోజకవర్గంలో అర్హులైన పోడు రైతులకు పట్టాలు ఇవ్వడంతో పాటు సబ్సిడీ ఎరువులు అందిస్తాం. కౌలు రైతులకు సైతం న్యాయం చేస్తాం.



నవతెలంగాణ : స్వయం ఉపాధి కల్పనకు ఏం చేస్తారు ?

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు: భూపాలపల్లి ఏరియా సింగరేణి, జెన్కో కార్మికుల పిల్లలే అధికంగా ఉన్నారు. వీరికి ఉన్నత విద్య అం దించేందుకు కావాల్సిన వనరు లు ఏర్పాటు చేస్తా. స్వయం ఉపాధి కల్పించేందుకు పరి శ్రమలు ఏర్పాటుపై దష్టి సారిస్తా. నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో అంతర్జాతీయ పాఠశాలల ఏర్పాటు చేయిస్తా ..నిరుద్యోగ యువత కు నెలకు రూ. 4వేల భతి ఇప్పిస్తా.

నవతెలంగాణ : నూతన మండలంలో సౌకర్యాలు లేవు కదా?

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు: రేగొండ మండలంలో నూతనంగా గోరి కొత్తపల్లి మండలం ఏర్పాటయింది. ప్రజల పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటైన మండలంలో గత పాలకులు సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారు. త్వరలోనే మండలానికి అవసరమైన ప్రభుత్వ భవనాల ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుంది.

నవతెలంగాణ : సాగునీటి పరిస్థితి ఎలా ఉంది?

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు: నా లక్ష్యం ఒక్కటే. ప్రతి ఎకరాకు సాగునీరందించడం. ప్రత్యేకించి నియోజకవర్గం లో కాళేశ్వరం నీటిని తెప్పించడం.ప్రతి ఎకరానికి రెండు పంట లకు నీరందించేలా ప్రణాళిక ఉంటుంది. అంతేకాకుండా డీబీఎం 38 కాల్వ నుంచి రేగొండ, టేకుమట్ల, చిట్యాల మండల రైతులకు సాగునీరు అందేలా దృష్టిసారిస్తా. దేవాదుల పైపులైన్ ద్వారా అన్ని చెరువుల్లోకి నీటిని మళ్లిస్తా

నవతెలంగాణ : సింగరేణి కార్మికుల గురించి ఏం చెప్తారు?

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు: భూపాలపల్లి ఈరోజు జిల్లా కేంద్రం అయింది అంటే ఇక్కడ అపార ఖనిజ సంపద బొగ్గు విద్యుత్ ఉండడమే ప్రధాన కారణం. సుమారు 5410 మంది కార్మికులు ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. . గత నెల 27 న జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో భూపాలపల్లిలో కాంగ్రెస్ అనుబంధమైన ఐఎన్టీయూసీని గెలిపించి నాకు మరింత బాధ్యత పెంచారు. కార్మికుల సౌకర్యా ర్థం ఆసుపత్రులలో వైద్య అధికారులతో పాటు సౌకర్యాలు ఏర్పా టు చేయడం జరుగుతుంది. ప్రభుత్వం నుండి వారికి వచ్చే బెనిఫిట్స్ అందేలా కషి చేస్తా.

నవతెలంగాణ : పాలనపరంగా అధికారుల తీరు ఎలా ఉంది ?

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు : జిల్లాలో పాలనపరంగా కొంత అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ అధికారులను, ప్రజా ప్రతినిధులను సమన్వయపరుస్తూ పార్టీలకతీతంగా నియోజకవర్గ సమగ్ర అభివద్ధికి కషి చేయాలని కోరడం జరిగింది. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని కూడా హెచ్చరించడం జరిగింది. ఏది ఏమైనాప్పటికీ తనపై నమ్మకంతో ఎమ్మెల్యేగా గెలిపించిన భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా సేవ చేస్తూ నిత్యం ప్రజల మధ్య ఉంటానంటూ నియోజకవర్గ ప్రజలందరూ, అధికారులు ప్రజాప్రతినిధులు అష్ట ఐశ్వర్య ఆయు ఆరోగ్యాలతో జీవించాలని కోరుతూ... నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



ములుగు ప్రాంతానికి రెండు పంటలకు సాగునీరు అందించే విధంగా కృషి చేస్తా...

- రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని పంపు హౌస్ నుండి జంగాలపల్లి, బంజరుపల్లి గ్రామాల చెరువులకు రాష్ట్ర పంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదివారం సాగు నీరు వదిలారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తలపునే గోదావరి ఉన్న ఈ ప్రాంతానికి చుక్క నీరు ఇవ్వకుండా ఇతర ప్రాంతాలకు మన నీళ్లను తీసుకుపోయి గత ప్రభుత్వం ఈ ప్రాంతానికి అన్యాయం చేసిందని అన్నారు. రామప్ప రిజర్వాయర్ చేసి పక్క నియోజక వర్గాలకు సాగు నీరు తీసుకుపోయి మనకు మాత్రం చుక్క నీరు ఇవ్వకుండా రైతాంగానికి గత ప్రభుత్వం అన్యాయం చేసిందని అన్నారు. ఈ ప్రాంత రైతులకు త్వరలోనే రెండు పంటలకు సాగునీరు అందించేలా కృషి చేస్తానని త్వరలోనే ముఖ్య మంత్రిని కలిసి పంపు హౌస్ నుండి మిగితా మండలాలకు కూడా సాగు నీరు ఇచ్చే విధంగా చూస్తానని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈఈ ఇరిగేషన్‌శాఖ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమిశెట్టి సురేందర్ జన్మదినోత్సవ వేడుకలకు హాజరైన సీతక్క



మంత్రి వ్యక్తిగత అంగరక్షకులు ఎమిశెట్టి సురేందర్ జన్మదినోత్సవం సందర్భంగా ఆదివారం మంత్రిదనసరి సీతక్క హాజరై కేకు కట్ చేయించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, ములుగు మండల అధ్యక్షులు ఎండి. చాంద్ పాషా, ములుగు పట్టణ అధ్యక్షులు చింతనిప్పుల బిక్షపతి, ములుగు మండల ఎస్సిసెల్ అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి, అజ్జు, అసెంబ్లీ నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ బొమ్మకంటి రమేష్, అర్రెం ప్రవీణ్, మరొక వ్యక్తిగత అంగరక్షకులు రాధారపు నరేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

సర్పంచ్ బండారి హరినాథంకు మంత్రి పరామర్శ



హన్మకొండ మాక్స్ కేర్ ఆసుపత్రిలో ములుగు సర్పంచ్ బండారి హరినాథం తల్లి గత కొద్దిరోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతోంది. వారిని మంత్రి దనసరి సీతక్క ఆదివారం పరామర్శించి ఆరోగ్య వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబం ధైర్యాన్ని కోల్పోవద్దని, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

మనసున్న మహారాజు...వ్యాపారంలో 'రారాజు'

- విక్రమార్కుడిలా ఆటోమొబైల్ వ్యాపారం
- అన్నదాతలకు సుపరిచితుడు
- సీపీఐ(ఎం)కు, వ్యవసాయానికి చేదోడు వాదోడు
- అన్న బాటలోనే అంచలంచలుగా ఎదిగిన గుర్రం 'పుల్లారావు'





నవతెలంగాణ-వెంకటాపురం

అతను సాధారణ రైతు కుటుంబంలో పుట్టాడు. బ్రతుకు తెరువు నిమిత్తం ఆయన అన్నతో బాటుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు జిల్లా నుంచి 1992లో వచ్చాడు. అంచలంచలుగా ఎదిగి అందరి మన్ననలు పొందాడు. ఏజెన్సీ వ్యవసాయానికి అనుగుణంగా వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉంచుతూ... రైతులకు అందుబాటు ధరలకు అందిస్తున్నాడు. ఆటో మొబైల్ రంగంలో కింగులా ఏజెన్సీ రైతులకు అండగా నిలుస్తున్నాడు. ఆయనే వెంకటాపురం మండలానికి చెందిన "గుర్రం పుల్లారావు" నూతన సంవత్సర సందర్భంగా ఆయన ఎదిగిన తీరు అందరికీ ఆదర్శప్రాయం వివరాల్లోకి వెళితే....

వెంకటాపురం మండల కేంద్రంలో పుల్లారావు ఆయన అన్న గుర్రం వెంకటేశ్వర్లు తో కలిసి శ్రీ వెంకటేశ్వర ఆటోమొబైల్ వ్యాపారాన్ని ప్రారంభించారు. వ్యవసాయానికి సంబంధించిన పరికరాలను రైతులకు అందుబాటు ధరలకు విక్రయిస్తూ వెంకటాపురం, వాజేడు మండలాలతో పాటు చత్తీస్గడ్, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల రైతులకు సుపరిచితుడు అయ్యాడు. మొబైల్ సామాగ్రి తో పాటు వ్యవసాయాని కి సంబంధించిన పరికరాలను సైతం రైతులకు అందుబాటు ధరలో అందించడం విశేషం. వ్యాపారం కొనసాగించే క్రమంలోనే తన అన్న గుర్రం వెంకటేశ్వర్లు ఆకస్మికంగా మరణించాడు. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన పుల్లారావు వ్యాపారాన్ని వదిలేద్దామని అనుకున్నారు. బంధువులు, మిత్రుల సూచనల మేరకు అదేవిధంగా 33 ఏళ్లుగా కొనసాగిస్తూ వ్యాపారాన్ని మరింత విస్తృతం చేశాడు. చిన్న, సన్న కారు రైతులకు మొదలు పెద్ద రైతులకు కూడా వారి వ్యాపారానికి అవసరమైన వస్తువులను శ్రీ వెంకటేశ్వర ఆటోమొబైల్స్ లో కొనుగోలు చేయడం పరిపాటిగా మారింది. అందుబాటులో లేని పరికరాలను సైతం రైతులకు ఇబ్బంది కలగకుండా విజయవాడ, వరంగల్, హైదరాబాద్ లాంటి పట్టాల నుంచి తెప్పిచ్చే తెప్పించేలా సేవలందించడం మరో విశేషం. ఇలా అన్ని వర్గాల ప్రజలకు సుపరిస్తుడైన గుర్రం పుల్లారావు స్థానికంగా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. వెంకటాపురం మండలంలో తనకంటూ ఒక గుర్తింపును తెచ్చుకున్నాడు.

అన్న బాటలోనే ...
సీపీఐ(ఎం) పార్టీకి చేదోడు వాదోడు....

తన అన్న గుర్రం వెంకటేశ్వర్లు వ్యవసాయ నిమిత్తం మండల కేంద్రానికి వచ్చాడు. అదే గ్రామంలో భద్రాచలం ఏజెన్సీలో సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలకు చేస్తున్న పోరాటాలకు ఆకర్షితుడయ్యాడు. కడవరకు మార్క్సిజమే ఊపిరిగా ఎర్రజెండాను వీడలేదు. ఇదే బాటలో తమ్ముడు గుర్రం పుల్లారావు సైతం మొదల నుంచి సిపిఎం పార్టీ అంటే మక్కువ. పార్టీ కోసం వ్యాపారం నడిపిస్తూనే ఆనాడు ప్రజాశక్తి పేపర్ సైతం మండల. నడిపించాడు. తన అన్న ఆశయాలకు అనుగుణంగా పుల్లారావు సిపిఎం పార్టీకి చేదోడు వాదోడుగా ఉంటున్నాడు మండలంలో జరిగే పలు కార్యక్రమాలకు అండగా నిలుస్తూ పార్టీ పెద్దల ఆశీస్సులు పొందుతున్నారు.

రిటైర్డ్ సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఎమ్మెల్యే సత్తన్నకు రిటైర్డ్ కార్మికుల వినతి

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

సింగరేణిలో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గుండేటి సమ్మయ్య ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. అనంతరం సమ్మయ్య మాట్లాడుతూ గతంలో సింగరేణిలో పనిచేసిన వారికి రూ.300, రూ.500, రూ.1000, రూ.1500 మాత్రమే పెన్షన్ వస్తుందని, ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి పెన్షన్ రివైజ్ చేయాలని సింగరేణిలో నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని యాజమాన్యం బేఖాతరు చేస్తున్నారని, ప్రభుత్వం అందించి ఆసరా పెన్షన్ కంటే హీనంగా ఉన్నదని అన్నారు. తద్వారా తమ బతుకులు అధ్వానంగా ఉన్నాయని వాపోయారు. కొత్తగా కొలువు తీరిన ప్రభుత్వంలోనైనా తమ బతుకులు మారాలని ఆశిస్తూ తమ డిమాండ్లను వివరించారు. పెన్షన్స్ పెంచాలని, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు ఏరియా ఆసుపత్రిలో సిపి ఆర్ఎంఎస్ హెల్త్ కార్డులో ఎటువంటి కోతలు లేకుండా ఉచితంగా వైద్యం అందించాలని కోరారు. 40 వేల రూపాయలతో కార్మికులకు, ఆఫీసర్లకు వ్యత్యాసం లేకుండా హెల్త్ కార్డులను రిటైర్డ్ ఆఫీసర్లకు వలె 25 లక్షల రూపాయలకు వైద్య సదుపాయం పెంచి ఇవ్వాలని, కార్మికులు రిటైర్ అయిన రోజే కార్మికులకు సంస్థ అందించే బెనిఫిట్స్ అందించాలని అన్నారు. రూ. 20లక్షల గ్రాడ్యుటీ 01.01.2007 నుండి రిటైర్ అయిన కార్మికులకు త్వరలోనే ఏరియర్స్ ఇవ్వాలని, రిటైర్ అయిన ప్రతి కార్మికునికి ఇంటి నిర్మాణ నిమిత్తం 200 గజాల స్థలం ఇప్పించాలని అన్నారు. కార్మికుల కలయిక ,సమావేశాల నిమిత్తం కమ్యూనిటీ హాల్ నిమిత్తం స్థలం, నిధులు కేటాయించాలని, తెల్ల రేషన్ కార్డ్ ఇప్పించాలని, కుటుంబ భద్రత కోసం ఐదు లక్షల బీమా ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గీట్ల రాజిరెడ్డి, సెక్రెటరీ కొండపాక సాంబయ్య, ఉపాధ్యక్షులు మాడుగుల సమ్మిరెడ్డి, కోశాధికారి తోట రాజయ్య, బొట్ల స్వామికొలిపాక నర్సింగరావు, ఆశాడపు రంగయ్య,భీమయ్య, నల్లాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.





రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

నూతనంగా రాష్ట్రంలో ఏర్పడిన ప్రభుత్వం నిధులతో కూడిన రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి రెడ్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కషి చేయాలని రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పసర గ్రామంలో పి ఎస్ ఆర్ గార్డెన్ లో రెడ్డి సంఘం మండల 2024 క్యాలెండర్ మండల అధ్యక్షులు బొబ్బ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోపు జైపాల్ రెడ్డి హాజరై తొలుత క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ఇచ్చిన హామీ ప్రకారం నిధులతో కూడిన రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాష్ట్ర వ్యాప్తంగా రెడ్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు పిట్ట శ్రీనివాస్ రెడ్డి, మీడియా ప్రతినిధి కామెడీ సంతోష్ రెడ్డి, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు అబ్బుల కిషన్ రెడ్డి, రెడ్డి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కొమురెల్లి భూమిరెడ్డి, అధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు రెడ్డి సంధ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.20వేల విలువచేసే కోతుల బోను గ్రామానికి అంకితం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామానికి చెందిన సామర్థపు క్రాంతి తన తండ్రి బాలరాజు జ్ఞాపకార్థం రూ.20వేల విలువ చేసే కోతుల బోను గ్రామానికి అంకితం ఇచ్చారు. ఆదివారం పస్రా గ్రామంలో కోతులు పట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్న భూక్య సుమలత సక్రు నాయక్ దంపతులను అభినందించారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ తన తండ్రి సామర్థపు ప్రజలు కోతుల వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కోతుల బాధ నుండి ప్రజలను రక్షించేందుకు సుమలత సక్రు నాయక్ దంపతులు ఈ బోను అందించినట్టు తెలిపారు. క్రాంతిని స్ఫూర్తిగా తీసుకొని మరికొంతమంది దాతలు ముందుకు వస్తే కోతులను పూర్తిగా నివారించొచ్చని అన్నారు. అనంతరం క్రాంతి కుటుంబ సభ్యులకు పలువురు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల కేంద్రంలో ఎస్సై భవాని సేన్ ఆధ్వర్యంలో ఆదివారంరాత్రి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. అందులో భాగంగా వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి వాహనదారులకు పలు సూచనలు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎంహెచ్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలో ఎస్ఎంఎస్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు కోరారు. ఆదివారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని కాళేశ్వరం గ్రామంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో ఎస్ఎఫ్ఐ మహాదేవపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రంలో చదువుతున్న విద్యార్థులు మౌలిక సదుపాయాలు లేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నట్టు తెలిపారు. మండల కేంద్రంలో ఇంటర్, డిగ్రీ కళాశాలు ఉన్నప్పటికీ ఎస్ఎంఎస్ హాస్టల్స్ లేవన్నారు. హాస్టల్స్ ఏర్పాటు చేయాలని సంబంధించి అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవట్లేదన్నారు. మండల కేంద్రంలో ఉన్న జనరల్ హాస్టల్స్‌లో కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. టెన్త్ చదువుకున్న విద్యార్థులు పై చదువుల కోసం అనేక అవస్తలు పడుతున్నారని అన్నారు. విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకునే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి మండల కేంద్రంలో ఎస్సీ గర్ల్స్, ఎస్సీ బాయ్స్, బీసీ గర్ల్స్, బీసీ బాయ్స్, ఎస్టీ గర్ల్స్, ఎస్సీ బాయ్స్ హాస్టల్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన



కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంల మహాదేవపూర్ మండల కార్యదర్శి గోమాస నరేష్, తదితరులు పాల్గొన్నారు.

జబ్బార్ కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీతక్క దగ్గర పని చేస్తున్న జబ్బార్ (వెంకట నారాయణ) కొద్దిరోజుల క్రితం ప్రమాద వశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి అండగా వారి చిన్ననాటి స్నేహితులు అండగా నిలిచారు. తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క చేతుల మీదుగా రూ.6 లక్షల రూపాయలు జబ్బార్ కుటుంబానికి ఆదివారం అందజేశారు. ఓజబ్బార్ కుమార్తె చదువుల కొరకు వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, జబ్బార్ చిన్ననాటి స్నేహితులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన వరంగల్ నూతన కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

నవతెలంగాణ - ములుగు

వరంగల్ పోలిస్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝా ఆదివారం తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్కని హన్మకొండ లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

వార్డ్ బాయ్ జనార్ధన్‌కు ఘన నివాళి

నవతెలంగాణ - ములుగు

జోవహర్‌నగర్ గ్రామానికి చెందిన కోపల జనార్ధన్ కొన్ని సంవత్సరాల నుండి ములుగు ఏరియా హాస్పిటల్‌లో ఔట్సోర్సింగ్‌లో వార్డ్ బాయ్‌గా (ఏంఎన్‌ఓ) విధులు నిర్వర్తిస్తూ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తుది శ్వాస విడిచారు. మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ తరఫున మృతుడి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పించాలని, ప్రభుత్వ బెనిఫిట్స్ అందజేయాలని, వారికి కట్ అయిన పిఎఫ్ లో కాంట్రిబ్యూషన్ అమౌంట్ లో వారి భార్యకు నెల నెలా పింఛన్ అందజేయాలని ములుగు జిల్లా కలెక్టర్, ఏరియా హాస్పిటల్ డిసిహెచ్ఎస్ అండ్ సూపరిండెంట్ కి మా మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ తరపున డిమాండ్ చేశారు. వారి అంతిమ సంస్కారాలకు ములుగు హాస్పిటల్ సిబ్బంది, యూనియన్ నాయకులు వెళ్లి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ ఉదయ్ రెడ్డి సతీష్, రమేష్, వినోద్, ఫజల్, వేణు, శ్రీను, కుమార్, మరియు వైద్య సిబ్బంది జనార్ధన్ పాల్గొని జనార్ధన్‌కు నివాళులర్పించారు.

కుమ్మరి సంఘం ములుగు జిల్లా అధ్యక్షుడిగా చెల్పూరి రాజ్ కుమార్

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లా కుమ్మరి సంఘం నూతన అధ్యక్షుడిగా గోవిందరావుపేట మండలం పస్రా గ్రామానికి చెందిన చెల్పూరి రాజ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ములుగు మండలం ఇంచర్ల లోని గట్టమ్మ ఆలయం సమీపంలో ఉన్న కుమ్మరి సంఘం భవనంలో జిల్లా అధ్యక్షుడు ఆషాడపు దేవేందర్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు నడికూడ జయంత్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్కాజిగిరి దయానంద్ హాజరై నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ములుగు జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షుడిగా చెల్పూరి రాజ్‌కుమార్,జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా ఓదెల శరత్ కుమార్, గౌరవ అధ్యక్షుడిగా ఆశాడపు దేవేందర్ గౌరవ సలహాదారులుగా కొమరంపాలెం ధర్మారావు, ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి కృష్ణ, జిల్లా కోశాధికారిగా కొత్తపల్లి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి విజయేందర్, పైడిపాల కుమార్ ఓదెల మొండయ్య రాజకీయ విభాగం అధ్యక్షులుగా శనిగారపు రమేష్, యూత్ అధ్యక్షులుగా నెల్లూట్ల సుమన్ ఉపాధ్యక్షులుగా పాలడుగుల రాకేష్, ప్రధాన కార్యదర్శిగా దుబ్బాక సుధాకర్, యూత్ ప్రధాన కార్యదర్శి దుబాగి సుధాకర్, సహాయ కార్యదర్శిగా ఏదునూరి రమేష్, వేములపల్లి రాజమౌళి, అధ్యక్షులుగా చెల్పూరి శంకర్ మహిళా అధ్యక్షురాలుగా వేములపల్లి మల్లక్క, మీడియా విభాగం అధ్యక్షులుగా పాలడుగుల రాకేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చెల్పూరి రాజ్ కుమార్ మాట్లాడుతూ సంఘం బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని అన్నాడు. తన ఎన్నికకు సహకరించిన అందరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కుమ్మర సంఘం జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

దేవుడి గుడి పై రాజకీయాలు సరికాదు

- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

లోకకళ్యాణార్థం నిర్మించిన కలియుగ వెంకటేశ్వర స్వామి దేవుడి గుడిపై రాజకీయాలు సరికాదని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరామరెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని మంజు నగర్ లో నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం పైన రాజకీయాలు చేయొద్దని గెలుపోటములు సహజమని , ఆలయ ప్రాంగణంలో నిర్మించిన భవనాలను ఆలయానికి ఆదాయం సమకూర్చే విధంగా నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. ఆలయానికి నెలకు సుమారు రెండు లక్షల రూపాయలు ఖర్చవుతాయని ప్రధానార్చకులు ఇతరత్రా సామాగ్రి స్టోర్ రూమ్ ఆలయ సౌకర్యార్థం నిర్మించామని అన్ని రంగులతో నిర్మాణాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అప్పుడున్న ప్రభుత్వం అధికారులు ఆలయ ప్రారంభోత్సవానికి వచ్చారని ఒక రోజులో గుడి నిర్మించలేదని గత ప్రభుత్వ లో ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పటి ప్రభుత్వం ఆదేశానుసారమే నిర్మాణం చేపట్టామని అన్నారు. ప్రారంభోత్సవ ఆహ్వానం అనివార్య కారణాలవల్ల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాలేకపోయారని అన్నారు. మంత్రులు జిల్లా అధికారులు సమక్షంలో ప్రారంభోత్సవం జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోవడంతో వెంకటేశ్వర స్వామి ఆలయం పై రాజకీయాలు చేస్తున్నారని, అధికారులు ఇచ్చిన నోటీసులకు కోర్టు నుండి స్టే కూడా తేవడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు అడ్డుకునే ప్రయత్నం నిలిపి వేయాలని కోరారు. ఆయనవెంట మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, బీఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు కటకం జనార్ధన్, మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ రావు, కౌన్సిలర్లు బద్ది సమ్మయ్య, జక్కం రవికుమార్, నూనె రాజు ముంజంపల్లి మురళి, శారద నారాయణ , నాయకులు ఉన్నారు.

దోపిడీ పాలన అంతం చేద్దాం.. తెలంగాణను రక్షించుకుందాం

- తెలంగాణ ఉద్యమకారుల వేదిక పిలుపు

నవతెలంగాణ-గోవిందరావుపేట

దోపిడీ పాలనను అంతం చేసి తెలంగాణను రక్షించుకుందామని తెలంగాణ ఉద్యమకారుల వేదిక నాయకులు సోమ రామమూర్తి, చింతకింది కుమారస్వామి, సాయిని నరేందర్, చాపర్తి కుమార్ గాడ్గే పిలుపునిచ్చారు. ఆదివారం గోవిందరావుపేట మండలంలోని పస్రాలో సంబంధిత కరపత్రాలు పంపిణీచేసి వారు మాట్లాడారు. పోరాడి సాధించుకున్న రా ష్ట్రంలో కేసీఆర్‌కు అధి కారం అప్పగిస్తే సీమాంధ్ర దోపిడీని మించిన దోపిడీకి



పాల్పడి, తెలంగాణ సమాజాన్ని, నిరుద్యోగులను వంచించాడని ఆరోపించారు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ములుగు నియోజకవర్గంలో వ్యవసాయ రంగాన్ని, విద్య, వైద్య రంగాలను అభివృద్ధి చేసి ప్రజలకు సేవ చేయడంలో గత ప్రభుత్వం నిర్లక్షం వహించిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు చింత కష్ణ, నాయకులు చింత క్రాంతి, ఈక జగ్గారావు, రాంబాబు, పులుగుజ్జు వెంకన్న, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు రస్పూత్ సీతారాం నాయక్, బూక్యా రాజు తదతరులు పాల్గొన్నారు.

2024లో నమ్మకంతో ముందుకు వెళ్దాం...

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మీనరసింహారావు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు 2024 నూతన సంవత్సరం నుండి మరింత ముందుకు వెళ్లాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం లక్ష్మీనరసింహారావు తన నివాసంలో విలేకరులతో సమావేశమయ్యారు. ముందుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులకు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరంలో పార్లమెంటు లోకల్ బాడీ ఎలక్షన్స్ రా నున్నాయని గత సంవత్సరం చేదు అనుభవాలను పక్కనపెట్టి ధైర్యంతో ముందుకు సాగాలన్నారు. మన పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవడానికి అందరూ సమన్వయంతో కషి చేయాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువుదీరి నెలరోజులు కావస్తుందన్నారు. వరి కోతలు అయిపోతున్నాయని, క్వింటా ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. మంత్రి సీతక్క కూడా ఈ విషయంపై స్పందించాలన్నారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా చాలామంది లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు అయి ఉన్నాయని, వారందరికీ ఇంటి నిర్మాణానికి



అవకాశం కల్పించాలన్నారు. దళిత బంధు కోసం 1100 మంది లబ్ధిదారులు ఎంపికై నిధుల మంజూరు కోసం ఎదురుచూస్తున్నారని వారికి కూడా ప్రభుత్వం న్యాయం చేయాలన్నారు. లబ్ధిదారులకు ఎలాంటి నిరాశ కల్పించవద్దని లక్ష్మీనరసింహారావు తెలిపారు.

ఏఎస్సైగా ప్రమోషన్ పొందిన ఎస్బీ హెడ్ కానిస్టేబుల్ రమేష్

- అభినందించిన ఎస్పీ గౌస్ ఆలం

నవతెలంగాణ - ములుగు



ములుగులో స్పెషల్ బ్రాంచిలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ఎం.రమేష్ బాబు ఏఎస్సైగా ప్రమోషన్ పొందారు. ఎస్పీ గౌస్ ఆలం రమేష్‌బాబుకు ఏఎస్సై బ్యాడ్జి అందజేసి అభినందించారు. 1990లో కానిస్టేబులగా ఎంపికైన రమేష్‌బాబు 2013లో హెడ్ కానిస్టేబుల్‌గా ప్రమోషన్ పొందారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో పనిచేసిన రమేష్ బాబు ఏఎస్సైగా ప్రమోషన్ పొందగా ఎస్పీతోపాటు పోలీసు అధికారులు, తోటి సిబ్బంది అభినందనలు తెలిపారు.

మానవ హక్కుల కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడిగా స్వామి యాదవ్

నవతెలంగాణ-మహాదేవపూర్



మానవ హక్కుల జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆతుకూరి స్వామి యాదవ్ను నియమించినట్లు ఆదివారం ఉపాధ్యక్షుడు స్వామి యాదవ్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు మొగ్గుల్లా భద్రయ్య నియామకపుత్రాన్ని అందించినట్లు వెల్లడించారు తనపై నమ్మకంతో మానవ హక్కుల కమిషన్ జిల్లా బాధ్యత అప్పగించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు



నాగారంలో అయ్యప్ప మహా పడిపూజ

- హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామంలో అయ్యప్ప మహా పడిపూజ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది. ఈ మహా పడిపూజ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహాపడిపూజలతో ఎంతగానో శుభాలు కలుగుతాయని అన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. గ్రామంలో నిర్మించతలపెట్టిన ఆలయ నిర్మాణానికి అన్ని విధాలా తన వంతుగా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రతి పాఠశాలలో అవసరమైన మేరకు ఉపాధ్యాయులను నియమించాలి

- ఎస్టీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, ఏళ్ల మధుసూదన్

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ రాష్ట్రంలో గత 10 సంవత్సరాల నుండి విద్యా విషయక అంశాలపై కనీసం సమీక్ష చేయకుండా విద్యా వ్యవస్థను పట్టించుకోకుండా ఉన్న తరుణంలో ప్రస్తుత ప్రభుత్వం విద్యా వ్యవస్థపై సమీక్ష నిర్వహించి ప్రతి గ్రామపంచాయతీలో ఒక పాఠశాల ఉండాలని, ఆ పాఠశాలకు విద్యార్థులను పంపాలని, మూతబడిన పాఠశాలలను పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకొని అధికారులకు ఆదేశించడం ఎస్టీయు ములుగు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శిరుప సతీష్ కుమార్, ఏళ్ల మధుసూదన్ హర్షిస్తున్నట్లు ఆదివారం పేర్కొన్నారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి ప్రతీ పాఠశాలలో సరిపెడే ఉపాధ్యాయ సిబ్బందిని నియమించాలని అన్నారు. ఒకవేళ నియామకం ఆలస్యమైనచో ఉపాధ్యాయుల ఖాళీలు ఉన్న స్థలంలో వెంటనే విద్యా వాలంటీర్‌లను నియమించాలన్నారు. తద్వారా విద్యార్థులకు పాఠశాలకు వచ్చే ఆసక్తి ఉంటుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో అనేక ఖాళీలు ఉన్నాయని, ఇటీవల నిర్వహించిన బదిలీలు, పదోన్నతుల్లో పూర్తిస్థాయిలో నిర్వహించకపోవడం ఉపాధ్యాయ వర్గంలో అసంతృప్తి ఉందని అన్నారు. దీని నివారణ కొరకు బదిలీ అయిన ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేసి, వారు బదిలీ అయిన పాఠశాలకు పంపి తద్వారా ఏర్పడిన ఖాళీలలో విద్యా వాలంటీర్ వ్యవస్థ ద్వారా బోధన జరిగేలా చూడాలన్నారు. పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. పాఠశాలల పరిశుభ్రత కొరకు స్కావెంజర్ వ్యవస్థను పునరుద్ధరించాలన్నారు. పాఠ్యాంశ బోధన విషయంలో ఉపాధ్యాయులకు స్వేచ్ఛ లేని తొలిమెట్టు, ఉన్నతి కార్యక్రమాలను రద్దు చేయాలన్నారు. అక్రమ డిప్యూటేషన్ పై హైదరాబాదులోని రాష్ట్ర విద్యా పరిశోధన మండలిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వారి పాఠశాలలకు పంపించాలని కోరారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయ, ఉద్యోగులకు సకాలంలో వేతనాలు అందించాలని, పెండింగ్ బిల్లులను సత్వరమే మంజూరు చేయాలని కోరారు.

'నల్లగొండ వరప్రసాద్'కు సన్మానం

నవతెలంగాణ-మహదేవపూర్



మండల పరిధి శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో వంట స్వామిగా పనిచేస్తున్న నల్లగొండ వరప్రసాద్ ఆదివారం పదవీ విరమణ పొందారు. 1991లో ఈ దేవస్థానంలో పాచక స్వామిగా నియామకమై విధులు నిర్వహించారన్నారు. వరప్రసాద్ 65 సంవత్సరాలు పూర్తి కావడంతో దేవస్థానం కళ్యాణ మండపంలో ఆదివారం కార్యనిర్వాహణా అధికారి ఎస్ మహేష్ ఆధ్వర్యంలో పదవీ విరమణ కార్యక్రమం చేపట్టారు. వరప్రసాద్ దంపతులను స్వామివారి శేష వస్త్రములు, స్వామివారి ఫోటో ప్రసాదం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు కామిడీ రామ్ రెడ్డి, శ్యాంసుందర్ దేవుడా, అర్చకులు, సిబ్బంది, వరప్రసాద్ గారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం

నవతెలంగాణ-మల్హర్ రావు



మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మండల స్థాయి ఇంటర్మీడియట్ క్రీడా పోటీలు నిర్వహించినట్లుగా పాఠశాల ప్రిన్సిపాల్ దూడ వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా మండలంలోని తాడిచెర్ల,మల్లారం, మోడల్ స్కూల్,దుబ్బపేటలోని కేజీ బీవి పాఠశాలల విద్యార్థులకు కోకో, కబడ్డీ తదితర పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు జెడ్పిటిసి కోమల బహుమతులు ప్రదానం చేసినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జనగామ స్వరూప, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

మంత్రి దనసరి అనసూయ సీతక్క

నవతెలంగాణ - ములుగు



2023 సంవత్సరాన్ని వదిలి 2024 నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్నా ములుగు నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ప్రజలందరికీ పేరు పేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు అని నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితాలలో నూతన అధ్యాయంగా ఉండాలని ప్రతి ఒక్కరికి ఈ యొక్క నూతన సంవత్సరం లాభదాయకంగా ఉపయోగపడాలని అందరం సంతోషంగా ఉండాలని రాష్ట్రం అభివద్ధి చెందాలని, అభివద్ధి చెందడం కోసం కావాల్సినటువంటి మరి ఐక్యత అదే విధంగా శాంతి మంచి మనసుతోటి ముందుకెళ్దాం అని మంత్రి తెలిపారు.

జిల్లా ప్రజలకు నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ - ములుగు



నూతన ఆంగ్ల సంవత్సరం పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ నూతన సంవత్సరంలో జిల్లా అభివద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. ఫిబ్రవరి లో జరిగే మేడారం జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా శుభప్రదంగా జరగాలని, పర్యావరణ హితంగా, ప్లాస్టిక్ రహితంగా జాతర జరగాలని, ఇందుకు అన్ని వర్గాల వారు తమ వంతు బాధ్యతను త్రికరణశుద్ధితో నెరవేర్చాలన్నారు. ప్రజా పాలన కార్యక్రమం లో అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. రాబోయే నూతన ఆంగ్ల సంవత్సరంలో జిల్లా ప్రజలకు అంతా మేలే జరగాలని, అందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెల్లో ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం : ములుగు జిల్లా కలెక్టర్

ఆస్పిరేషనల్ బ్లాక్ డెవలప్మెంట్ ప్రోగ్రాం (ఏబిపి) ములుగు జిల్లా కన్నాయిగూడెం బ్లాక్(మండలం) లో ఖాళీగా ఉన్న ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెల్లో (ఎన్ఐటిఐ ఏవైఓజి) ఉద్యోగానికి తాత్కాలిక ప్రతిపాదికన నియామకం కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం తెలిపారు.ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెల్లో ఉద్యోగానికి ఏదైనా విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలని అదేవిధంగా డేటా అనాలసిస్, సోషల్ మీడియా ఆర్గనైజేషన్, ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ స్కిల్స్, డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ లో పనిచేసిన అనుభవం, కమ్యూనికేషన్స్ స్కిల్స్, స్థానిక భాషలో నైపుణ్యం ఉన్నవారు ఈ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఆరు నెలలు లేదా 12 నెలల కాలానికి తాత్కాలిక ఎంపిక అవుతారు వారికి నెలకు 55 వేల రూపాయల రెమ్యూనరేషన్ అందించడం జరుగుతుంది. ఉమ్మడి వరంగల్ జిల్లా అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఆసక్తి కలిగిన అర్హులైన అభ్యర్థులు తమ అర్హత ధవపత్రాలను నేరుగా ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)కి కలెక్టర్ కార్యాలయంలో సమర్పించవచ్చని లేదా csection.mulugu@gmail.comమెయిల్ ద్వారా కూడా ఈనెల 10వరకు సాయంత్రం 5గంటల లోపు దరఖాస్తు చేసుకో వాలన్నారు. ఈనెల12న ఫిజికల్ ఫెరిఫికేషన్ ఒరిజినల్ సర్టిఫికేట్స్ ప్ర్యూటిని 5 గంటల లోపు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఇంటర్వ్యూ ఉంటుందని పేర్కొన్నారు.

మద్యం మత్తులో వాహనాలు నడిపితే చర్యలు

- భూపాలపల్లి సిఐ రామనరసింహారెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని ఇతరులకు ఆటంకం కలిగించి, మద్యం మత్తులో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని భూపాలపల్లి సిఐ రామ్ నరసింహారెడ్డి హెచ్చరించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడిపితే పదివేల రూపాయల జరిమాన 6 నెలల జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. డిసెంబర్ 31 రాత్రి నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని, వేడుకల పేరుతో మద్యం సేవించి రోడ్ల పైకి రావడం, డీజేలు సౌండ్ బాక్స్‌లు పెట్టి ఇబ్బందులు పెట్టొద్దన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడదని,మైనర్లు వాహనాలు నడపకూడదని,తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు.

ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి

సమాచార హక్కుచట్టం జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్

నవతెలంగాణలి-మల్హర్‌రావు

నూతన సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని సమాచార హక్కుచట్టం రక్షణ వేదిక భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ ఆకాంక్షించారు.ఆదివారం మండల కేంద్రంలో మాట్లాడారు కాలం అనంతమైనదని, కాలానికి అంతం లేదు, క్షణాలు, నిమిషాలు, గంటలు, రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు, దశాబ్దాలు, శతాబ్దాలుగా, మనం కాలాన్ని విభజించి లెక్కలు వేసుకొని కొత్త సంవత్సరం, వస్తుందన్నారు. గతంలో మనకు ఎన్నో చేదు అనుభవాలు, మరెన్నో తీపి గుర్తులు, కష్టసుఖాలు కలయిక జీవితం, అత్యున్నతమైన శిఖరం పక్కన అగాదమునే, లోయ ఉన్నట్లు సుఖం పక్కన కష్టాలు ఉంటాయి,కష్టాల్లో కొలిమిలో కాలినప్పుడు సుఖ%శీ% విలువ తెలుస్తుందన్నారు.గతం పునాదుల మీద వర్తమానంలో జీవిస్తూ సమీప భవిష్యత్తును దర్శిస్తూ మనం నిర్దేశించుకున్న లక్ష్యం వైపు ముందుకు సాగడమే జీవితం,అలా రేపటి మీద ఆశతో ఆశవాహ దక్పథంతో జీవిస్తున్న అలుపెరుగని బాటసారి లందరికీ 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా బిజెహెచ్ పిఎస్ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

కాటారం మండలంలోని అంబేద్కర్ చౌరాస్తాలో ఆదివారం బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి, 22వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి,జెండాను ఆవిష్కరించినట్లుగా బేడ బుడగ జంగాల హక్కుల పోరాట సమితి భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు తూర్పాటి రజనీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు బిజెహెచ్ పిఎస్ వ్యవస్థాపకులు సిరిగిరి మన్నెం, వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు గగనం మంతప్ప, వ్యవస్థాపక చైర్ పర్సన్ గగనం శ్రీనివాసులు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోడిగంటి నరసింహ, రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు యడవల్లి వీరప్ప, రాష్ట్ర కోశాధికారి తుర్పటి శ్రీను,రాష్ట్ర యూత్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సిరివాటి రమేష్ తదితరులు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెహెచ్ పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

వాగ్దేవి పాటశాలలో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచర్లలోని శ్రీ వాగ్దేవి ప్రయివేటు పాఠశాలలో శనివారం పాత సంవత్సరం 2023కు సంవత్సరానికి వీడ్కోలు పలికి 2024 నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. అనంతరం కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు అంగరంగవైభవంగా నిర్వహించి, పిల్లలు అట పాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాగం కుమార్ విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో నూతన ఉత్సా హంతో నూతన విషయాలను తెలుసుకుంటూ ప్రతి ఒక్కరూ చదువులలో ముందు ఉంటూ తమ నైపుణ్యాన్ని పెంచుకుంటూ చదువులలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వనిత,సంధ్య మమత, లావణ్య, ఉషారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డుల ఈ-కేవైసీకి గడువు జనవరి 31

నవతెలంగాణ-మహాదేవపూర్

రేషన్‌కార్డు లబ్ధిదారులు జనవరి 31వ తేదీలోగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ దేవేందర్ సింగ్ చౌహాన్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారని తాసిల్దార్ లక్ష్మీరాజయ్య ఒక ప్రకటన లో పేర్కొన్నారు. రెండు నెలలుగా చౌకధరల దుకాణాల్లో డీలర్లు ఈ-కేవైసీని సేకరిస్తున్నారు. ఇందుకోసం ఆధార్ ధ్రువీకరణ, వేలిముద్రలు, కంటిపాప గుర్తింపును తీసుకుంటున్నారు. ఈ అవకాశాన్ని లబ్ధిదారులు వినియోగించుకోవాలని కోరారు.

పదోన్నతిపై వెళ్లడం హర్షణీయం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని నైనాల గ్రామంలో జీడీఎస్ బీపీఎంగా విధులు నిర్వహించిన మట్టెడ ప్రశాంత్‌కు ఇటీవల పదోన్నతి లభించడం పట్ల పోస్ట్ ఆఫీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోస్ట్ విద్యాసాగర్ హర్ష వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ కార్యాలయంలో సబ్ పోస్ట్ ఆఫీసర్ కె.రవిదాస్‌తో ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులకు విధులు నిర్వహించి ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి బదిలీపై ప్రమోషన్లపై వెళ్ళటం సాధారణమన్నారు. కానీ ఇన్ని రోజులు కలిసి ఉండి నేడు వెళ్లడం ఒకపక్క బాధాకరమైన మరో ప్రక్క ప్రమోషన్ దొరకడం పట్ల సంతోషంగా ఉందన్నారు. తోటి బిపిఎంలు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెయిల్ వెర్సల్ సైదులు, బాలకృష్ణ, ఈడిడిఏఎం అశోక్, ఈడి ప్యాకర్ పి.ఉప్పలయ్య బీపీఎంలు తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ పార్టీ మండల సంయుక్త కార్యదర్శిగా ఆకుల అనిల్

- కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని నైనాల గ్రామానికి చెందిన ఆకుల అనిల్‌ను కాంగ్రెస్ పార్టీ మండల సంయుక్త కార్యదర్శిగా నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో ఆదివారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యెదెళ్ల యాదవ రెడ్డి మాజీ జెడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లుతో కలిసి నియామక పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆకుల అనిల్ కాంగ్రెస్ పార్టీకి ఎంతో కృషి చేశారని పార్టీ అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకైన వ్యక్తిగా గుర్తింపు పొందారని పార్టీ అభివృద్ధికి కృషి చేసినందుకు గుర్తించి ఈ పదవిని కట్టబెట్టామన్నారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు ఏవి ప్రవేశపెట్టిన వాటిలో పాల్గొని విజయవంతం చేసి పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. రాబోయే ఎన్నికల్లో అభ్యర్థి గెలుపుకు నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు యాసం యాకయ్య, ఉపాధ్యక్షుడు కొమ్మన బోయిన యాకయ్య, ఆ పార్టీ సీనియర్ నాయకుడు నాయిని శ్రీపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ ప్రధాన కార్యదర్శి దండంపల్లి సైదులు, నాయకులు ఆకుల వెంకన్న, పెరుమాండ్ల సాగర్, దండంపల్లి సోమయ్య, ఏర్పుల యాకయ్య, ఏర్పుల మహేందర్, యాసం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా కాంగ్రెస్ మాజీ జెడ్పీటీసీ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ పార్టీ నెల్లికుదురు మండల మాజీ జెడ్పీటీసీ, ఆ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ హెచ్.వెంకటేశ్వర్ల 47వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏదేళ్ల యాదవ రెడ్డి ఆ పార్టీ మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని ఆదివారం హెచ్.వెంకటేశ్వర జన్మదిన వేడుకను పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని శాల్వాతో ఘనంగా సత్కరించి పేదలకు రోగులకు వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం హెచ్.వెంకటేశ్వర్లు చిన్ననాటి నుండి ఎన్నో ఏళ్లుగా పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పేదల ప్రక్షాన నిలబడి ఎన్నో ఒడిదుడుకులు, పదవులు చేపట్టి పార్టీ అభివృద్ధి కోసం జరిగిన ఎన్నికలలో అభ్యర్థుల గెలుపు కోసం ఎంతగానో కష్టపడి కృషి చేసిన వ్యక్తి అని అన్నారు. ఆయన జన్మదిన వేడుకలను నేడు మండల కేంద్రంలో ఆయా గ్రామ శాఖ అధ్యక్షులతో కలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరికుంట్ల మౌనేందర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వారి పల్లి పూర్ణచందర్, కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు పూర్ణచందర్, రాష్ట్ర, జిల్లా, మండల గ్రామ నాయకులు పెరుమాండ్ల గుట్టయ్య నరేష్, రత్నపురం యాకయ్య, మంచాల వెంకన్న, ఆకుల నాగన్న, మల్లేష్, రవి, కుమార్, జిలకర యాలాద్రి, బండారి మల్లయ్య, మౌలానా వెంకటేశ్వర్లు, కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

సోమనాథుడి సాహిత్యాన్ని ప్రపంచానికి చాటాలి





- తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ తంగెడ కిషన్ రావు
- పాలకుర్తిలో ఘనంగా సోమనాథ కళాపీఠం పురస్కారాల ప్రధానోత్సవం
- హాజరైన ప్రముఖ కవులు, రచయితలు, సాహితీవేత్తలు

నవతెలంగాణ-పాలకుర్తి

సోమనాథుడి సాహిత్యాన్ని ప్రేరేపించడంతోపాటు ప్రపంచానికి చాటి చెప్పాలని తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ తంగెడ కిషన్ రావు అన్నారు. సోమనాథ కళా పీఠం సాహిత్య సంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో వేదిక అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ అధ్యక్షతన మండల కేంద్రంలో గల శుభం కన్వెన్షన్ హాల్లో జరిగిన పురస్కారాల ప్రధానోత్సవ సభలో కవులు రచయితలు జ్యోతి ప్రజ్వలన చేశారు. అంతకు మదు సోమనాథ ఆడిటోరియాన్ని, స్మృతి వనాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ సాహితీ విప్లవ మూర్తి పాల్కురికి సోమనాథుడి జన్మస్థలంలో సాహిత్య, కళా, పండిత, పరిశోధన రంగాలలో విశిష్ట సేవలందించిన వారు సోమనాథుడి జన్మస్థలంలో పురస్కారాలు స్వీకరించడం ఒక మహత్కార్యం అని అన్నారు.సోమనాథుడి తత్వం, సామాజిక న్యాయం తరతరాలకు చెరగని ఆదర్శం అని అన్నారు. మూడు దశాబ్దాలుగా సోమనాథ కళాపీఠం సేవలు వెలకట్టలేనివని ఆయన అన్నారు. సోమనాథ సాహిత్య పురస్కారానికి డాక్టర్ కానుకుర్తి శెట్టి సోమశేఖర్, సోమనాథ సామాజిక శోధన పురస్కారానికి డాక్టర్ నలిమెల భాస్కర్, సోమనాథ రంగస్థల పురస్కారానికి మంచాల రమేశ్, పందిళ్ల శేఖర్ బాబు రాజయ్య శాస్త్రి స్వచ్ఛంద భాషా సేవ పురస్కారానికి డాక్టర్ మైథిలి అబ్బరాజు, వీరమనేని చలపతిరావు సాహిత్య పురస్కారానికి ఎంఎస్ఆర్ వెంకటరమణ, ముశం దామోదర్ రావు ప్రాచీన చరిత్ర వైజ్ఞానిక పరిశోధన పురస్కారానికి డాక్టర్ సిఎస్ఆర్ ప్రభు, డాక్టర్ రాపోలు సోమయ్య ప్రతిభా పురస్కారానికి డాక్టర్ అరూరి మహేందర్, దేవగిరి రాజయ్య స్మారక బిరుదు బూస రేణుకారాధ్యలు పురస్కారాలు స్వీకరించారు. అనంతరం పురస్కార గ్రహీతలు తమతమ అనుభవాలను, స్పందనలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, ప్రొఫెసర్ అవుటి జగదీష్, వీరమనేని యాకాంతరావు, కోడూరు నరసింహా రెడ్డి, దేవగిరి లక్ష్మన్న, దేవగిరి అనిల్, డివీఆర్ శర్మ, డాక్టర్ మార్గం లక్ష్మినారాయణ, ఇమ్మడి దామోదర్, జక్కుల రవీందర్, వీరమనేని వెంకటేశ్వరరావు, రాపాక విజయ్, మాచర్ల పుల్లయ్య, గుమ్మడి రాజుల సాంబయ్య, గూడూరు లెనిన్, మెరుగు మధు సూదన్, కూరపాటి సుదర్శన్, చెరుకు వెంకట్, తదితరులు పాల్గొన్నారు. పొట్లపల్లి సింధూజ కూచిపూడి నృత్యం వీక్షకులను అలరించింది.



న్యూ ఇయర్ సంబరాలు

నవతెలంగాణ-మరిపెడ

గతించిన ఏడాదికి వీడ్కోలు చెప్తూ.. కొంగొత్త ఆశలతో నూతన ఆంగ్ల సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆదివారం రాత్రి అంబురాన్నంటేలా సంబరాలు చేసుకొని ఆటాపాటలతో ఉత్సాహంగా గడిపి అర్ధరాత్రి వేళ యువత స్వాగతం పలికారు. మండలంలోని 44 గ్రామాలు వివిధ గిరిజన తండాలు, శివారుకాలనీలు, మరిపెడ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా పలు హెూటళ్ల, బేకరీలు, రెస్టారెంట్లు, స్వీట్ షాపులు ప్రత్యేక ఆఫర్లు ప్రకటించారు. న్యూ ఇయర్‌ను పురస్కరించుకుని వ్యాపారులు ప్రత్యేక ఆఫర్లు ఏర్పాటు చేస్తున్నారు. చికెన్, మటన్, ఫిష్, వెజ్ బిర్యానీ జంబో, రెడ్ బకెట్, గ్రీన్ బకెట్, ఫ్యామిలీ ప్యాక్లతో ఆపర్లు ప్రకటించారు. కేకులకు, స్వీట్లకు గిరాకీ పెరిగింది. యువత సంబురాల్లో ఎక్కువగా పాల్గొన్నారు.



అబ్బురపర్చనున్న రంగవల్లులు..

మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలోని తొర్రూరల్ ప్రాంతంలో ప్రతీ ఒక్కరూ న్యూ ఇయర్ సందర్భంగా ఇళ్ల ముంగిళ్లలో వేసే రంగవల్లులు వేశారు. మహిళలు శనివారం సాయంత్రమే వీటికి కావల్సిన రంగులను కొనుగోలు చేశారు. స్నేహితులు, కుటుంబసభ్యులతో కలిసి న్యూఇయర్ వేడుకలు జరుపుకున్నారు.

ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులు : హెచ్ఎం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఉపాధ్యాయులు సమాజ మార్గదర్శకులని గెజిటెడ్ హెచ్ఎం కె. రఘునందన్ రావు తెలిపారు. మండలంలోని నాంచారి మడూరు గ్రామంలోని జయంతి కాలనీ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రఘునందన్ రావు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సుదీర్ఘ కాలం పాటు జయంతి కాలనీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేసిన రఘునందన్ రావు ఇటీవలే హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం కొండపర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు హెచ్ఎంగా బదిలీపై వెళ్లారు.పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ బృందం శాలువా,పూలమాలతో రఘునందన్ రావును సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, సమాజంలో ఉత్తమ పౌరులను తయారు చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ఉద్యోగులకు బదిలీలు సహజమేనని, ఎక్కడ పని చేసినా అంకిత భావం అవసరమని తెలిపారు. గ్రామీణ పాఠశాలలను బలోపేతం చేయడంలో ఉపాధ్యాయుల కృషి ఎనలేనిదని తెలిపారు. విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించి వారిని ఆయా సబ్జెక్టుల్లో పట్టు సాధించేలా తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరస్వామి శ్రీధర్ రెడ్డి, యాకాంబ్రం, కేదారి, ఉపేందర్, అనుపమ, శ్రీదేవి, ఎస్ఎంసీ చైర్మన్ రమేష్ పాల్గొన్నారు.

